

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 128 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 4 మార్చి 2025 | వెల : 4/-



## ప్రధాని మోదీ సఫారీ..

- చేతిలో కెమెరా.. ముందు సింహం..
- మోదీకి ఎదురొచ్చిన సింహాలు..
- ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని
- ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం'
- గుజరాత్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ


# కృష్ణా జలాల్లో అన్యాయం

- కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి
- కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి
- ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి
- బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఏపీ తీసుకెళుతున్న అధిక జలాలను ఆపాలని కోరాం
- కేంద్రం అత్యవసర జోక్యం చేసుకుని అన్యాయాన్ని ఆపాలి
- ఏపీ తీసుకెళుతున్న పదివేల క్యూసెక్కుల నీటిని అయిదువేలకు



**న్యూఢిల్లీ**

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని - మిగతా3లో




టన్నెల్ లో చిక్కుకున్న వారిని


## బయటకు తీసుకురండి!

- తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు
- ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్
- పిల్ దాఖలు చేసిన నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్
- ప్రమాదం జరిగి పది రోజులవుతున్నా కార్మికుల ఆచూకీ లేదని వెల్లడి
- ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి

## అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర



- దాడి చేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్ ఐఎస్ఐ ఉగ్రదాడిని భగ్నం చేసిన భారత్
- గుజరాత్, హర్యానా యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్
- పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్న ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో పట్టుబడ్డాడు.



## ముంచుకొస్తున్న ఎండలు

- మార్చి నుంచే ఎండలు దంచి కొట్టనున్నాయి
- ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఎలా ఉంటాయోనని చాలా మంది ఇప్పటి నుంచే బెంబేలెత్తిపోతున్నారు.
- ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా హీట్ వేవ్స్ వస్తాయని వాతావరణశాఖ అంచనా

# రంగంలోకి మీనాక్షి నటరాజన్

- కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యచరణ
- అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలు
- పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశం
- ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం.



**హైదరాబాద్**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు - మిగతా3లో

# తెలంగాణలో క్యాస్ట్ పాలిటిక్స్

- కులగణన తర్వాత క్యాస్ట్ పాలిటిక్స్ జోరందుకున్నాయి
- ఓవైపు బీసీ నినాదం తెరపైకి రాగా.. మరోవైపు మున్నూరు కాపు నేతలు భేటీ అయ్యారు.
- వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నేతలు సమావేశమయ్యారు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తీర్మానం



**హైదరాబాద్**

తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. ముఖ్యంగా కులగణన తర్వాత క్యాస్ట్ పాలిటిక్స్ జోరందుకున్నాయి. ఓవైపు బీసీ నినాదం తెరపైకి రాగా.. మరోవైపు మున్నూరు కాపు నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు హాజరవ్వడం గమనార్హం. కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఇంట్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నేతలు సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తీర్మానం చేశారు. అటు నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కులగణనపై పలు సందేహాలు ఉన్నాయని.. ప్రతి గ్రామంలో కులగణన వివరాలు ప్రభుత్వం ప్రదర్శించాలని డిమాండ్ చేశారుమున్నూరు కాపుల జనాభాను ప్రభుత్వం తక్కువ చేసి చూపెట్టిందని నేతలు అభిప్రాయపడ్డారు. అందుకు ప్రత్యేకంగా కులం తరుపున సర్వే కమిటీ వేసుకున్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను కో ఆపరేటివ్ సొసైటి లాగా తుతూ మంత్రంగా ఏర్పాటు చేశారని.. పూర్తి స్థాయి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలని నిర్ణయించారు.మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. కోకాపేటలో గత ప్రభుత్వం 5 ఎకరాల భూమిని మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం ఇచ్చింది. అక్కడ భూమి ఉన్న నేపథ్యంలో దాన్ని సమంతరం చేసి భవన నిర్మాణం చేసుకునేందుకు వీలుగా.. నిధులు పెంచాలని నేతలు



## తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణలో కాంగ్రెస్ ఇంఛార్జి మారారన్న మహేశ్వర్ రెడ్డి
- ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్య

**హైదరాబాద్**

తెలంగాణలో నాలుగు స్తంభాలాటగా మంత్రి వర్గం నడుస్తోందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ క్యాబినెట్ లో కలహాలు, కథలు కథలుగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఈ ఆగస్టు వరకూ తెలంగాణలో - మిగతా3లో

# భారత స్టాక్ మార్కెట్‌కు ఏమైంది



**ముంబై :** భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. గత 5 నెలల్లో బీఎస్‌ఈ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.91.13 లక్షల కోట్లు కోల్పోయింది. అంటే గత 5 నెలల్లో మార్కెట్ నుండి రూ. 91 లక్షల కోట్ల నిధులు తుడిచి పెట్టుకుపోయాయి అమ్మకాలు ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బీఎస్‌ఇ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 3.40 శాతానికి పైగా పడిపోయింది. బీఎస్‌ఇ మిడ్-క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం క్షీణించింది. పతంజలి ఫుడ్స్, గ్రాన్యుల్స్ ఇండియా, ఆదిత్య బిర్లా రియల్ ఎస్టేట్, దీపక్ ఫెర్టిలైజర్స్, రెడింగ్టన్ వంటి స్టాక్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, ఐఆవి ఇండస్ట్రీస్, స్టార్ హెల్త్ & అలైడ్ ఇన్సూరెన్స్, పాలీక్యాబ్ ఇండియా, ఐఆర్‌బి, ఖీఫీ కేబుల్, కోల్ ఇండియా వంటి స్టాక్‌లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు, 81 బీఎస్‌ఇ-లిస్టెడ్ స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌ను తాకగా, 460 స్టాక్‌లు లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. ఇదే కాలంలో, 46 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకోగా, 817 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బీఎస్‌ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది. గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బీఎస్‌ఇ మార్కెట్ క్యాప్ రూ.29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. డిసెంబర్ నెలలో సెన్సెక్స్ 1,663.78 పాయింట్లు లేదా 2.08 శాతం పడిపోయింది. నిఫ్టీ 486.3 పాయింట్లు అంటే 2.01 శాతం క్షీణించింది. జనవరి నెలలో క్షీణత కాలం కనిపించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది. నిజానికి, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన జీడీపీ గణాంకాలు ఈ సాయంత్రం విడుదల కానున్నాయి. ఈ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోగలదని పెట్టుబడిదారులు విశ్వసిస్తున్నారు. కానీ ఆర్థిక వృద్ధి మందగించడం, ఆదాయాలు బలహీనంగా ఉండటం, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ చివరిలో నమోదైన రికార్డు స్థాయి నుండి మార్కెట్ 14 శాతం పడిపోయింది. భారత స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరిపారు. 2025లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు రూ.1,13,721 కోట్ల విలువైన భారతీయ స్టాక్‌లను విక్రయించారని ఎన్‌ఎస్‌డీఎల్ డేటా చూపిస్తుంది. 5 నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి దాదాపు 3.11 లక్షల కోట్ల రూపాయలను ఉపసంహరించుకున్నారు. ఫిబ్రవరిలో, ఎఫ్ఐఐలు రూ.47,349 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, డిఐఐలు రూ.52,544 కోట్ల విలువైన నికర కొనుగోళ్లు చేశారు. అంతేకాకుండా ఆసియా మార్కెట్లు కూడా క్షీణతను చూశాయి. ఓఎంఎ ఆసియా మాజీ జపాన్ సూచీ 1.21 శాతం పడిపోయింది. వాల్ స్ట్రీట్‌లో ఎన్విడియా బలహీన ఫలితాల తర్వాత ఈ క్షీణత వచ్చింది. మాగ్నిఫిసెంట్ సెవెన్ మెగా-క్యాప్ కంపెనీలతో సహా ఎన్విడియా ఆదాయ నివేదిక తర్వాత ఏఐ స్టాక్‌లు కూడా అమ్ముడయ్యాయి. ఈ కథనం రాసే సమయానికి, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.2 శాతం పడిపోయింది. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, టెక్ మహీంద్రా, ఎంఫసిస్ అత్యధికంగా 4.5 శాతం వరకు నష్టపోయాయి. ఇది కాకుండా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే నిర్ణయం కారణంగా మార్కెట్లో అనిశ్చితి నెలకొంది. కెనడా, మెక్సికో నుండి దిగుమతులపై 25 శాతం సుంకాన్ని డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. ఇది మార్చి 4 నుండి అమల్లోకి వస్తుంది. దీంతోపాటు, ట్రంప్ చైనా వస్తువులపై 10 శాతం సుంకం విధించారు. యూరోపియన్ యూనియన్ నుండి వచ్చే సరుకులపై 25 శాతం సుంకం విధిస్తానని హామీ ఇచ్చారు. దీని కారణంగా మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. భారత స్టాక్ మార్కెట్ పతనంలో చైనా పాత్ర కూడా ముఖ్యమైనది. గత నెలలో తీవ్ర క్షీణత తర్వాత చైనా మార్కెట్లో పెట్టుబడులు పుంజుకున్నాయని బోఫా సెక్యూరిటీస్ తెలిపింది. కాగా, భారత మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారుల పెట్టుబడులు రెండేళ్ల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. అక్టోబర్ 2024 నుండి, భారతదేశ మార్కెట్ క్యాప్ 1 ట్రిలియన్ డాలర్లు తగ్గింది. అయితే చైనా మార్కెట్ క్యాప్ 2 ట్రిలియన్ డాలర్లు పెరిగింది. నిఫ్టీలో 1.55 శాతం క్షీణతకు భిన్నంగా, చైనా హ్యాంగ్ సెంగ్ సూచీ కేవలం ఒక నెలలోనే 18.7 శాతం పెరిగింది. మార్కెట్ ప్రస్తుత దిద్దుబాటు స్థితిలో ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాబట్టి ఏదైనా కొత్త పెట్టుబడి పెట్టే ముందు, కంపెనీ ప్రాథమికాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, మా నిపుణుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే పెట్టుబడి పెట్టండి.

## ప్రజల చేతిలోనే ఆరువేల కోట్లు


**ముంబై :** నకిలీ కరెన్సీ, అసాంఘిక శక్తుల చేతుల్లో భారీగా నగదు నేపథ్యంలో కేంద్రం 2000 రూ.500, రూ.1000 నోట్లు రద్దు చేసింది. వాటి స్థానంలో కొత్తగా రూ.2 వేల నోట్లు ముద్రించింది. అయితే ఈ నోట్లు కూడా అక్రమాలకు కారణం అవుతుండడం, బ్లాక్ చేస్తుండడంతో 2023, మే 19న రూ.2 వేల నోట్ల ఉప సంహరించుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నోట్లు ఉన్నవారు బ్యాంకుల్లో డిపాజిట్ చేయాలని తెలిపింది. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం ఇప్పటికీ రూ.2 వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లలో 98.18% (అంటే దాదాపు రూ. 3.49 లక్షల కోట్లు) బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. అయితే, ఇంకా ప్రజల వద్ద రూ. 6,471 కోట్ల విలువైన రూ. 2 వేల నోట్లు ఉన్నాయని ఆర్‌బీఐ తెలిపింది.
మొత్తం విలువ (మే 19, 2023 నాటికి): రూ. 3.56 లక్షల కోట్లు
తిరిగి వచ్చిన విలువ (మార్చి 1, 2025 నాటికి): రూ. 3.49 లక్షల కోట్లు (98.18%) ప్రజల వద్ద మిగిలిన విలువ: రూ. 6,471 కోట్లు ఈ రూ. 2 వేల నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీగా (లీగల్ టెండర్) కొనసాగుతున్నాయి. అంటే, వీటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చు లేదా బ్యాంకుల్లో జమ చేయవచ్చు. ప్రజలు ఈ నోట్లను ఆర్‌బీఐ 19 ఇష్యూ ఆఫీసులలో జమ చేయవచ్చు లేదా ఇండియా పోస్ట్ ద్వారా ఆర్‌బీఐ ఆఫీసులకు పంపి తమ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయించుకోవచ్చు. రూ.2 వేల నోట్ల ఉప సంహరణ తర్వాత నోట్ల మార్పిడి లేదా డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం కల్పించింది. తర్వాత అక్టోబర్ 7 వరకు గడువు పొడిగించింది. ఆ తర్వాత ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే నోట్లు స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులకు చేరినట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఇప్పటికీ నోట్లు ఉన్నవారు రిజర్వు బ్యాంకు రీజినల్ ఆఫీసుల్లో లేదా పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపాలని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్పూర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గౌహతి, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీ ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేయవచ్చు.

## అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర




**గాంధీనగర్:** అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడి చేసేందుకు ప్రయత్నించిన పాకిస్తాన్ ఐఎస్ఐ ఉగ్రదాడిని భారత్ భగ్నం చేసింది. గుజరాత్, హర్యానా యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా హర్యానాలో ఉగ్రవాది రెహ్మాన్‌ను అరెస్ట్ చేసింది. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్న ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో పట్టుబడ్డాడు. భద్రతా సంస్థల సమాచారం మేరకు.. ఐఎస్ఐ సంస్థ అబ్దుల్ రెహ్మాన్ ద్వారా అయోధ్య రామ్ మందిరంపై దాడి చేయించేందుకు ప్లాన్ చేసింది. ఉగ్రవాదిలో భాగంగా అబ్దుల్ రెహ్మాన్ రామమందిరంపై రెక్కీ నిర్వహించాడు. సమాచారాన్ని సేకరించి ఐఎస్ఐకి చేరవేర్చాడు. అనంతరం, అబ్దుల్ రెహ్మాన్ ఫైజాబాద్ నుంచి ట్రైన్‌లో మొదట ఫరీదాబాద్ చేరుకున్నాడు. ఫరీదాబాద్‌లో హ్యాండ్ గ్రెనేడ్‌లను సేకరించాడు. వాటిని తీసుకుని ట్రైన్ ద్వారా అయోధ్య వెళ్లాల్సి ఉంది. అనంతరం ఆ హ్యాండ్ గ్రెనేడ్‌తో రామమందిరంపై దాడి చేసేలా ప్లాన్ వేశాడు. అంతకంటే ముందే దేశ భద్రతా సంస్థలు అందించిన సమాచారంతో గుజరాత్ ఏటీఎస్, ఫరీదాబాద్ ఎటీఎస్ స్క్వాడ్ అబ్దుల్ రెహ్మాన్‌ను అదుపులోకి తీసుకున్నాయి. అయోధ్యరామ మందిరంపై ఉగ్రదాడిని భగ్నం చేశాయి.

## ముంచుకొస్తున్న ఎండలు..



ఈ ఏడాది దేశంలో మార్చి నుంచే ఎండలు దంచి కొట్టనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇలా మార్చి నుంచే ఎండలు మండిపోతే ఇక ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఎలా ఉంటాయోనని చాలా మంది ఇప్పటి నుంచే బెంబేలెత్తిపోతున్నారు. దీనికితోడు ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా హీట్ వేవ్స్ వస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో వేసవి కాలంలో ఎదురయ్యే అనారోగ్య సమస్యల నివారణకు వైద్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. అవేమిటో ఇప్పుడు చూద్దాం.. రోజులో ఒకటి రెండుసార్లు ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ని ఉపయోగించాలి. అలాగే నిమ్మరసం, మజ్జిగ /లస్సీ, పండ్ల రసాలతో పాటు ఇంట్లో తయారుచేసిన ఇతర పానీయాలలో కొద్దిగా ఉప్పు కలిపి తీసుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడే కాకుండా ఇంట్లో ఉన్నప్పుడు కూడా వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. అలాగే తప్పనిసరై బయటకు వెళ్లినప్పుడు ఎండ నుంచి రక్షణ పొందేందుకు గొడుగు, టోపీ, టవల్ వంటివి ఉపయోగిస్తూ నేరుగా శరీరానికి ఎండ తాకకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు వాతావరణానికి సంబంధించిన వార్తలను తెలుసుకోవాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా నడుచుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు తప్పనిసరైతేనే బయటకు వెళ్లాలి. వేసవిలో ఉదయం వేళ కిటికీలు, కర్టెన్‌లను మూసివేయాలి. సాయంత్రం సమయంలో చల్లని గాలి లోపలికి వచ్చేవిధంగా కిటికీలను తెరిచివుంచాలి. శిశువులు, పిల్లలు, గర్భిణులు, ఆరుబయట పనిచేసేవారు, మానసిక అనారోగ్యం కలిగినవారు, శారీరకంగా అనారోగ్యంతో ఉన్నవారు, గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు వేడి వాతావరణంలోకి వెళ్లినప్పుడు వారికి వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. అలాంటివారు డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలు ఉన్న రోజుల్లో మధ్యాహ్నం 12:00 నుంచి 3:00 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లకుండా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎండ ఎక్కువగా ఉండే సమయాల్లో వంట చేయడాన్ని తగ్గించాలి. ముందుగానే వంటపనులు పూర్తిచేసుకోవాలి. అలాగే వంట చేసే ప్రదేశంలో గాలి ఆడేందుకు తలుపులు, కిటికీలు తెరిచివుంచాలి. పార్క్ చేసిన వాహనాలలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివెళ్లకూడదు. ఎందుకంటే వాహనం లోపల ఏర్పడే ఉష్ణోగ్రత వారి ప్రాణానికే ప్రమాదం తీసుకొస్తుందనే సంగతిని గమనించాలి. ఎండల కారణంగా వికారం లేదా వాంతులు, తలనొప్పి, విపరీతమైన దాహం, మూత్రవిసర్జన తగ్గడం, వేగంగా శ్వాస తీసుకోవడం, అధికంగా గుండె కొట్టుకోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యుడిని సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రధాని మోదీ సఫారీ..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ జాతీయ ఉద్యానవనంలో జంగిల్ సఫారీని ఆస్వాదించారు. ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్‌కు ప్రధాని మోదీ చేరుకున్నారు. రాత్రి విశ్రాంతి తర్వాత సోమవారం ఉదయం జంగిల్ సఫారీకి వెళ్లారు. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు.

**మోదీకి ఎదురొచ్చిన సింహాలు..**

ప్రధాని మోదీ సఫారీలో వెళ్తుండగా నేషనల్ పార్క్‌లో సింహాలు సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ కనిపించాయి. ఆ దృశ్యాలను తన చేతిలోని కెమెరాలో బంధిస్తూ ముందుకు సాగారు. మధ్యలో ఒకచోట జీపు ఆపించి ప్రధానమంత్రి పలాష్ పువ్వులు కోశారు. వసంతకాలంలో మాత్రమే ఈ పువ్వులు వికసిస్తాయి. ఈ విశేషాలను చెప్తూ వన్యప్రాణులను సంరక్షించి, వాటి వైవిధ్యాన్ని కాపాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**జాతి భవిష్యత్తు మీ చేతుల్లోనే..**

ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 'ఈ రోజు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం' అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యులు అవ్వాలని ఆ అవసరం ప్రధాని పేర్కొన్నారు. ఈ జాతుల భవిష్యత్తును రక్షించండి. వన్యప్రాణులను కాపాడటంలో భారతదేశం చేస్తున్న కృషిని చూసి గర్విస్తున్నట్లు తెలిపారు.

**ప్రాజెక్ట్ లయన్ కోసం.. రూ.2900 కోట్లు..**

గిర్ జాతీయ ఉద్యానవనంలో ఆసియా సింహాలకు సంబంధించిన ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2900 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధి ద్వారా ఆసియా సింహాల సంరక్షణ పనులు జరుగుతాయి. ప్రస్తుతం ఆసియా సింహాలు కేవలం గుజరాత్‌లోనే ఉన్నాయి. ఇవి 9 జిల్లాల్లోని 53 తాలూకాల్లో దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయి. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియాలో వన్యప్రాణుల కోసం 'జాతీయ రిఫెరల్ సెంటర్' కూడా నిర్మిస్తున్నారు. అలాగే, వన్యప్రాణులను ట్రాక్ చేయడానికి గిర్ నేషనల్ పార్క్‌లో ఒక పర్యవేక్షణ కేంద్రం, ఆసుపత్రిని నిర్మించారు. లయన్ సఫారీ ఆస్వాదించాక జాతీయ వన్యప్రాణి బోర్డు ఏడవ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. జాతీయ వన్యప్రాణి బోర్డులో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ప్రతినిధులు, వన్యప్రాణి అధికారులు, రాష్ట్ర కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం తర్వాత, ప్రధాని మోదీ గిర్ జాతీయ ఉద్యానవన మహిళా ఉద్యోగులతో కూడా సమావేశమయ్యారు.

## ఐఐటీ బాబాపై గంజాయి కేసు, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపు

**జైపూర్:** ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో ఐఐటీ బాబాగా పాపులారిటీ సంపాదించుకున్న అభయ్ సింగ్‌పై జైపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయన బసచేసిన హోటల్‌లో ఏదో గందరగోళం జరుగుతోందని షిప్రాపథ్ పోలీసు స్టేషన్‌కు సోమవారంనాడు సమాచారం రావడంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన గంజాయి సేవిస్తుండటంతో అదుపులోకి తీసుకున్నారు. కొద్దిపాటి గంజాయి కూడా దొరకడంతో ఆయనపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. తక్కువ స్థాయి అఫెన్స్ కావడంతో ఆయనను పోలీసులు హెచ్చరించి విడిచిపెట్టారు.

**సూసైడ్ బెదిరింపు..**

కాగా, పోలీసు చర్య అనంతరం ఆత్మహత్య చేసుకుంటానంటూ ఆయన బెదిరించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన మద్దతుదారుల్లో ఆందోళన వ్యక్తమైంది. దీనిపై పోలీసులు ప్రస్తుతం విచారణ జరుపుతున్నారు. అయితే, ఐఐటీ బాబా అరెస్టు ప్రచారం నడుమ ఆయన తన భక్తుల మధ్య పుట్టినరోజు వేడుకలు చేసుకుంటూ కనిపించడం ఆసక్తికరంగా మారింది.



**ఐఐటీ బాబా వివరణ**

కాగా, తాను సూసైడ్ చేసుకుంటానన్న వార్తల్లో నిజం లేదని ఐఐటీ బాబా వివరణ ఇచ్చారు. అయితే తనపై పోలీసులు కేసు నమోదు చేయడం నిజమేనని, బెయిలు కూడా మంజూరైందని చెప్పారు. ఐఐటీ బాబా విషయంలో జరిగిన వరుస పరిణామాలపై షిప్రాపథ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ రాజేంద్ర గోదార మరింత వివరణ ఇచ్చారు. "బాబా అభయ్ సింగ్ అలియాస్ ఐఐటీ బాబా ఒక హోటల్‌లో ఉన్నారని, ఆయన ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉందని మాకు సమాచారం వచ్చింది. మేము అక్కడకు చేరుకునే సరికి ఆయన గంజాయి తీసుకుంటున్నట్టు మాతో చెప్పారు. ఇంకొంచెం తన దగ్గర ఉందని, స్పృహలో లేనప్పుడు ఏదైనా చెప్పి ఉండవచ్చునని ఆయన తెలిపారు. ఎన్‌డీపీఎస్ చట్టం కింద గంజాయి కలిగి ఉండటం నేరం. అయితే తక్కువ మొత్తం కావడంతో ఆయనను ఇంటరాగేట్ చేసి బెయిల్ బాండ్‌పై విడుదల చేశాం. సోషల్ మీడియాలో ఆయన ఏదో పోస్ట్ చేశారని, ఆయన సూసైడ్ చేసుకోవాలనుకుంటున్నారని బాబా అనుచరులు మాకు సమాచారం ఇచ్చారు. అవసరమైతే ఆయనను పిలిపించి తదుపరి విచారణ జరుపుతాం" అని ఎస్‌హెచ్ఓ తెలిపారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం

-మొదటిపేజీ తరువాయి

తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై కూడా అభ్యంతరం తెలిపామని వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణకు సంబంధించి గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు.

కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్తులో గోదావరి జలాల విషయంలోనూ వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు కానీ అన్ని సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు.

అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు.

గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి



నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

బనకచర్లపై ఏపీ ప్రభుత్వం ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపు పైనా చర్చించినట్లు చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగినట్లు చెప్పారు. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు అడిగామని మంత్రి తెలిపారు. టెలిమెట్రీలకు అవసరమైతే ఏపీ వాటాను కూడా భరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చేప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు.

మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (%చీణూూ% ) నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మిడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామన్నారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం

-మొదటిపేజీ తరువాయి

సీఎం మార్పు తథ్యమని మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు. అందులో భాగంగానే కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారన్నారు. ఆమెకు రాహుల్ గాంధీ అప్పగించిన టాస్క్ ఒక్కటే.. సీఎం ఛేంజ్ ఆపరేషన్ అంటూ చమత్కరించారు.ల తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మారారని, ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఇంఛార్జిగా రాహుల్ గాంధీ టీమ్ నుండి పెట్టినట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి మార్పు మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించినట్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మార్పు కోసం ఆమె కిందిస్థాయి నుండి సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రాబోయే డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం చెప్పారు.

ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే తాను మరో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి ఇటీవల వనపర్తి సభలో అన్నారని, కానీ ఆయనకు ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే ఢిల్లీ నుండి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం అవసరమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాడి తప్పిందని, మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని ఆయన అన్నారు. ఏ మంత్రి కూడా ముఖ్యమంత్రిని ఖాతరు చేయడం లేదని విమర్శించారు.

'తెలంగాణ ఆడపిల్లల ఆశీర్వాదం కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన మీనాక్షి నటరాజన్ ఆశీర్వాదం ఉంటేనే రేవంత్ సీఎంగా కొనసాగుతారు. రాహుల్ గాంధీ సొంత టీం నుంచి మీనాక్షి నటరాజన్ ను 'మిషన్ సీఎం ఛేంజ్ ఆపరేషన్' కోసం పంపించారు. మంత్రులు.. సీఎంను లెక్క చేయడం లేదని స్వయంగా రేవంత్ పార్టీ ఇంచార్జ్ ముందుకు చెప్పుకున్నారు.లి రాహుల్ గాంధీ ఇన్‌డైరెక్ట్ గా సీఎం ఛేంజ్ ఇండికేషన్ ఇచ్చినట్లు తెలుస్తుంది. సీఎం రేవంత్ ను పనిచేయనివ్వడం లేదని భట్టి, ఉత్తమ్, పొంగులేటిని అనుమానిస్తున్నారు. మూటల పంచాయతీ నడుస్తోంది. ఎవరి శాఖ వాళ్లదే అన్నట్లుగా ఉంది. తప్పనిసరి పరిస్థితుల్లో మేం ఎస్ఎల్బీసీకి వెళ్లిన తర్వాత సీఎం రేవంత్ అక్కడకు వెళ్లివచ్చారు.

ప్రతీ అంశం ఢిల్లీ కి చెరవేస్తున్నది.. రేవంత్ ను ఏ పని చేయకుండా అడ్డుకుంటున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని అనుకుంటున్నారు. దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్ ను తీసుకు వచ్చిన.. మాస్టర్ ప్లాన్ ఉత్తమ్ కుమార్ రెడ్డే. మిలటరీ మాస్టర్ ప్లాన్స్ ఉత్తమ్ కుమార్ రెడ్డివే. గతంలో ఇంచార్జ్ గా కుంతియాను తెచ్చుకున్నది ఉత్తమ్ కుమారే. మూడు మంత్రులు పోటీపడి అధిష్టానానికి కప్పం కడుతున్నారు. ఆ ముగ్గురు సీఎం రేవంత్ తో సంబంధం లేకుండా నేరుగా అధిష్టానంతో డీల్ చేసుకుంటున్నారు' అని మహేశ్వర్ రెడ్డి ఆరోపిస్తున్నారు.

## ఎఫ్ టీఎల్ నిర్ధారణ కోసం కమిటీ

**హైదరాబాద్ :** చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పడిన హైడ్రా.. అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా మారింది. అయితే.. హైడ్రాను బూచిలా చూపి.. కొంత మంది కొత్త దందాలు మొదలుపెట్టారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు ఎఫ్టీఎల్ విషయంలో అయోమయం నెలకొనగా.. దాన్నే ఆసరాగా చేసుకుని అమాయకులను మరింత భయపెట్టి అందినకాడికి దండుకుంటున్నారు. అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ సరిహద్దుల నిర్ధారణ పేరుతో జరుగుతున్న దందాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ పేరుతో.. కొంతమంది దందాలకు పాల్పడుతున్నారని.. రసీదులు, వాట్సాప్ మెస్సెజ్‌ల ఆధారాలతో సహా స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన రంగనాథ్.. సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పెద్ద చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణపై హైడ్రా చేస్తున్న కసరత్తును ఆసరాగా తీసుకుని.. ఎవరైనా దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.నీట మునిగిన లే ఔట్ ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దందాలకు పాల్పడుతున్న వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని బాధితులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. అలాంటి వారిపై హైడ్రా నుంచి కూడా కేసులు పెట్టాలని అధికారులను రంగనాథ్ ఆదేశించారు. అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని రంగనాథ్ స్పష్టం చేశారు.దాదాపు 95 ఎకరాలుండే చెరువు.. 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయంపై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని రంగనాథ్ తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందని పేర్కొన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్టీఎల్ నిర్ధారించనున్నట్టు రంగనాథ్ తెలిపారు.అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయమై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని... ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తి చేస్తామని కమిషనర్ చెప్పారు.జేఎన్‌టీయూ, ఐఐటీ కళాశాలలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుందన్నారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. నిష్పక్షపాతంగా... ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్( ఫుల్ ట్యాంక్ లెవెల్) నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని సూచించారు.నీట మునిగిన లే ఔట్ల ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల - జేఏసీలో సభ్యులు కావాలంటే రూ. వేయి చెల్లించాలని.. తర్వాత గజానికి రూ. 500లు చొప్పున చెల్లిస్తే ప్రభుత్వ శాఖలలో సర్దుబాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల - జేఏసీ ఛైర్మెన్ గా పరిచయం చేసుకుంటూ.. ఏకంగా ఒక రసీదు పుస్తకాన్ని ప్రచురించి.. చిరునామా(నందూరి) సత్యనారాయణ ఈ దందాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు.జేఎన్‌టీయూ, ఐఐటీ కాలేజీలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుందని రంగనాథ్ తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పుకొచ్చారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...?

**హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే అధికార ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయోనన్న ఆసక్తి నెలకొనగా.. ఇలాంటి సందర్భంలో అనూహ్య పరిణామం నెలకొంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై హస్తం పార్టీ వేటు వేసింది. పార్టీ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేసింది. గత కొంతకాలంగా బీసీ నినాదం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న వేదిక దొరికినప్పుడల్లా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలతో నిందిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో పాటు.. రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే రిపోర్టుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటమే కాకుండా.. ఆ నివేదికను కాల్చేయటం కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో.. పార్టీ నాయకత్వం మల్లన్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటమే కాకుండా క్షమశిక్షణా చర్యల కింద అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.ఇంతవరకు అందరూ ఊహించిందే. కానీ.. ప్రస్తుతం బీసీ రాగం ఎత్తున్న తీన్మార్ మల్లన్న తర్వాత ఏం చేయబోతున్నారు.. ఎలాంటి రాజకీయ ముందడుగు వేయనున్నారన్నది తెలంగాణ పాలిటిక్స్‌లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. గత కొంత కాలంగా తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతుందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో తీన్మార్ మల్లన్న సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించనున్నారా.. లేదంటే మరేదైనా పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారా అన్నది ఉత్కంఠగా మారింది.అయితే.. అన్ని పార్టీల్లోనూ ఉన్నత కులస్థులే ఉన్నారని.. బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా పోతోందంటూ ప్రతిసారి తన గళాన్ని వినిపిస్తున్న తీన్మార్ మల్లన్న.. బీసీ నినాదంతో కొత్త పార్టీ పెట్టనున్నారన్న అభిప్రాయాలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇందుకు బలం చేకూర్చేలా.. ఇప్పటికే "అవసరమైతే బీసీలంతా కలిసి ఓ పార్టీ పెడతాం" అంటూ ఆర్. కృష్ణయ్య, వట్టే జానయ్య లాంటి బీసీ సీనియర్ నాయకులు బహిరంగంగానే ప్రకటనలు చేశారు. దీంతో.. బీసీ నాయకులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు నడుం బిగించిన తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టే దిశగానే అడుగులు వేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు జనాలు.అయితే.. గత కొంతకాలంగా తెలంగాణ రాజకీయాల్లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. గత నెలలో నిర్వహించిన వరగంల్ బీసీ సభలోనే తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ ప్రకటిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే.. ఆ ప్రచారం మాత్రం నిజం కాలేదు. కాగా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేయటంతో.. ఇక ఎలాంటి అడ్డంకులు లేవని.. కొత్త పార్టీ పెట్టటం ఖాయమంటూ ఆయనకు మద్దతిచ్చే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. బీసీ నినాదం వల్లే కాంగ్రెస్ పార్టీ మల్లన్నను సస్పెండ్ చేసిందని.. బీసీల మద్దతు ఆయనకు ఇప్పటికే కావాల్సినంత వచ్చిందని చెప్తున్న ఆయన మద్దతుదారులు.. కొత్త పార్టీ పెట్టేందుకు ఇదే సరైన సమయమని అభిప్రాయపడుతున్నారు. అయితే.. బీసీ సంఘాల నాయకులతో చర్చించిన తర్వాతే తన రాజకీయ భవిష్యత్‌పై మల్లన్న అధికారికంగా ప్రకటన చేయనున్నారన్న టాక్ వినిపిస్తోంది.ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికర చర్చ కూడా సోషల్ మీడియాలో నడుస్తోంది. తీన్మార్ మల్లన్న గతంలో బీజేపీలో చేరగా.. కొన్ని కారణాల వల్ల బయటికి వచ్చి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీతో దోస్తీ కట్టిన విషయం తెలిసిందే. అయితే.. గత కొంతకాలంగా బీసీ నినాదాన్ని గట్టిగానే వినిపిస్తున్న బీజేపీ పార్టీలోకి.. తీన్మార్ మల్లన్న మళ్లీ వెళ్లే అవకాశం కూడా లేకపోలేదన్న టాక్ వినిపిస్తోంది.ఇది ఒక వాదన అయితే.. తీన్మార్ మల్లన్న తెలంగాణ టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారన్న ఆసక్తికర టాక్ నడుస్తోంది. కొంతకాలంగా తెలంగాణలో టీడీపీ యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. సరైన నాయకుడు ముందుకు రావటం లేదు. అయితే.. టీడీపీ ముందు నుంచి బీసీల పార్టీగా పేరున్న నేపథ్యంలో.. రాష్ట్ర అధ్యక్షుడి పదవి కూడా ఖాళీగానే ఉండటంతో..

## రంగంలోకి మీనాక్షి నటరాజన్

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు. ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే.

## టన్నెల్ లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురండి..!




ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్‌ను దాఖలు చేసింది. ప్రమాదం జరిగి పది రోజులవుతున్నప్పటికీ కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటున్నట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరవై నాలుగు గంటలు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సహాయక చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందని కోర్టుకు తెలిపారు. అడ్వొకేట్ జనరల్ తెలిపిన వివరాలను నమోదు చేసిన హైకోర్టు పిల్‌పై విచారణను ముగించింది. కాగా, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పదో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్‌లో టీబీఎం మిషన్ కటింగ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. అలాగే, నేడు కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ చర్యలను అధికారులు చేపట్టారు. పిల్లర్ వేసి కన్వేయర్ బెల్టును విస్తరించనున్నారు. ఇక, టన్నెల్‌లో ఊరుతున్న నీటితో పనులకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు.. టన్నెల్‌లో ఏడు మీటర్ల లోతు తవ్వినా కూడా కార్మికుల ఆచూకీ లభ్యం కావడం లేదు. జీపీఆర్ టెక్నాలజీ విఫలం కావడంతో గందరగోళం ఏర్పడుతోంది. పది రోజులుగా టన్నెల్‌లో ఉన్న వారి కోసం కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. గత నెల 22వ తేదీన శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) తొలి సొరంగం పైకప్పు కుప్పకూలడంతో గల్లంతైన 8 మంది కార్మికుల ఆచూకీ తెలియరాలేదు. కార్మికులను బయటికి తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ సహాయక బృందాలు 10 రోజులుగా చేస్తున్నప్రయ త్నాలు ఇంకా ఫలించలేదు.

## తెలంగాణలో క్యాస్ట్ పాలిటిక్స్

-మొదటిపేజీ తరువాయి

ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. తాజా రాజకీయాలపై చర్చించి.. పార్టీలకు అతీతంగా సంఘటితంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు.. మున్నూరు కాపుల ప్రాతినిధ్యం లేకుండా ఏ మంత్రివర్గం లేదని.. కచ్చితంగా మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్నూరు కాపులకు కోకాపేట్‌లో ఇచ్చిన ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తగిన ప్రాధ్యానత ఇస్తూనే, 10 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు నేతలు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తీర్మానించారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. తమ సత్తా ఏంటో చూపించాలని నేతలందరూ తీర్మానం చేశారు. ఆ సభకు ఛైర్మన్ వీహెచ్, సలహాదారుడిగా కేకే వ్యవహరించనున్నట్లు సమాచారం. దీనికితోడు ఉమ్మడి ఏపీలో తమ కమ్యూనిటీకి మంత్రి పదవి ఉండదేని, ఈ ప్రభుత్వంలోనూ అవకాశం ఇవ్వాలని నేతలంతా ప్రభుత్వాన్ని కోరనున్నారు.విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలన్నది నేతల డిమాండ్. ఆపై ఓ తీర్మానం కూడా చేశారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నది మరొక డిమాండ్. ప్రత్యేకంగా కులం తరపున సర్వే కమిటీ వేసినట్టు తెలుస్తోంది. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలన్నది కొందరు నేతల మాట. తాజా రాజకీయాలపై చర్చించిన వివిధ పార్టీల నేతలు, పార్టీలకు అతీతంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు.దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని.. ప్రభుత్వం కులానికే తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహణ కోసం మళ్లీ భేటీ కావాలని నేతలు నిర్ణయించారు. ఈ భేటీలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ పైనా చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేసి నిర్ణయం తీసుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమైంది. రాజకీయ కుట్రలను ఛేదిస్తూ.. సంఘటితంగా కలిసి పనిచేయాలని నేతలు చర్చించుకున్నారు.మున్నూరు కాపు నేతల సమావేశం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఓరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారనే చర్చ జరుగుతోంది. తమ సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం, అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.

సూర్య



# సంపాదకీయం

## ఒకే దేశం-ఒకే ఎన్నిక

దేశంలో జమిలి ఎన్నికలు జరపడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. మాజీ రాష్ట్రపతి కోవింద్ నాయకత్వంలో ఒక కమిటీ వేసి, రిపోర్టు తెప్పించుకుంది. లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టబడి, జేపీసీ పరిశీలనలో ఉంది. బిల్లు ప్రస్తుత రూపంలో న్యాయస్థానాల్లో నిలబడదని, ఎన్నికలు జమిలిగా నిర్వహించే లక్ష్యంతో ఆయా అసెంబ్లీల కాలవ్యవధిని కుదించడమన్నది రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి వ్యతిరేకమని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ ఇటీవల జేపీసీ ముందు తన అభిప్రాయాన్ని ప్రకటించినట్టుగా వార్తలు వచ్చాయి. ఫెడరల్ వ్యవస్థకు జమిలి ప్రమాదకరమని అనేక రాజకీయ పార్టీలు, సంస్థలు వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానాన్ని ఎలాగైనా అమలులోకి తేవాలన్న కృతనిశ్చయంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. రాజ్యాంగంలో ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు జరగాలని ఉంది గానీ, ఎన్నికైన ప్రభుత్వం ఐదేళ్లు ఖచ్చితంగా అధికారంలో ఉండాలని ఎక్కడా పేర్కొనలేదు. ఆయా సభల ఆమోదం ఉన్నంత వరకు మాత్రమే ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలో ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రాలలో ఎన్నికైన ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 అధికరణకు అనుగుణంగా రద్దు చేసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. జమిలి ఎన్నికలకై ప్రభుత్వం చేస్తున్న మూడు ప్రధాన వాదనలలో మొదటిది ఎన్నికల ఖర్చు తగ్గుతుందని. మన దేశంలో ఎన్నికల ఖర్చు రెండు రకాలుగా ఉంటోంది. ఒకటి ప్రభుత్వం పెట్టేది, రెండోది రాజకీయ పార్టీలు గానీ, పోటీ చేసే అభ్యర్థులు గానీ పెట్టేది. 2024లో జరిగిన ఎన్నికలలో 98 కోట్ల మంది ఓటర్లు, ఖర్చు సుమారు పది వేల కోట్ల రూపాయలని ఎన్నికల కమిషన్ పేర్కొంది. అంటే ఒక్కో ఓటరుకు ఐదేళ్ళకు వంద, సాలుకు ఇరవై రూపాయల ఖర్చు. జమిలి ఎన్నికల ద్వారా ఏటా ఐదు వేల కోట్ల రూపాయలు ఆదా అవుతాయని కోవింద్ కమిటీ తన నివేదికలో పేర్కొంది. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వార్షిక బడ్జెట్ సుమారు రూ.90లక్షల కోట్లు. అంటే ప్రతి ఏటా ఎన్నికలు జరిగినా ఖర్చు మొత్తం బడ్జెట్‌లో 0.0005 శాతం, అంటే వంద రూపాయలలో ఐదు పైసలు. ఇంత స్వల్ప మొత్తాన్ని ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశం ఖర్చు పెట్టలేదనడం సముచితం కాదు. గత సంవత్సరం కార్పొరేట్ల 1.7 లక్షల కోట్ల రూపాయల బ్యాంకు ఋణాలను మోదీ ప్రభుత్వం మాఫీ చేసింది. దానితో పోలిస్తే ఈ ఖర్చు అసలు లెక్కే కాదు. అయినా ప్రజాస్వామ్యానికి గుండెకాయ లాంటి ఎన్నికలను డబ్బుతో కొలవడం సహేతుకం కూడా కాదు. అదే సందర్భంలో 2024 ఎన్నికలలో లక్ష కోట్ల రూపాయలకు పైగా వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చు పెట్టారని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అనే సంస్థ నివేదించింది. అంటే ప్రభుత్వ ఖర్చుకు పది రెట్లకు పైగా పార్టీలు ఖర్చు పెట్టాయి. ఒక్కో పార్లమెంటు అభ్యర్థి కనీసంగా వంద నుండి రెండు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ ఖర్చును వారు రాజకీయ వ్యాపారానికి పెట్టుబడిగా చూస్తున్నారు. ఎన్నికల ఖర్చు ప్రభుత్వానిది నామమాత్రమే గానీ, అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు మాత్రం భారీగానే ఉంటోంది. వాస్తవంగా ఎన్నికల సందర్భంలో పార్టీల ప్రచారం, ఇతరత్రా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. లేబర్ డిమాండు అధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది. ఇది ఒక రకంగా సంపద పునః పంపిణీ కింద లెక్క అలాంటప్పుడు సామాన్యులకెందుకు బాధ. ఇంకో రకంగా చూస్తే, ఎన్నికల ముందు ప్రభుత్వాలు ధరలను సాధారణంగా పెంచవు. 2024 ఎన్నికల ముందు మోదీ ప్రభుత్వం గ్యాస్ ధరను రెండు వందల రూపాయలు, పెట్రోల్ ధరను తగ్గించింది. అందువల్ల ఎలా చూసినా తరచూ ఎన్నికల వలన ప్రజలకు లాభమే కానీ నష్టమేమీ కాదు. ఇక రెండో వాదన ఎన్నికల నియమావళి ప్రజలకు ఇబ్బంది కలగజేస్తోందనేది. వాస్తవంగా ఈ సమయంలో కూడా సాధారణ ప్రజలకు అసౌకర్యం ఏమీ ఏర్పడదు. వారి రోజువారీ జీవితం యథాతథంగానే సాగుతూ ఉంటుంది. ఇక్కడ కూడా ఇబ్బంది అధికార పార్టీలకే. ఎందువల్లనంటే ఎన్నికల ముందు ప్రజలపై భారాలు వేస్తే ఓడిపోతామనే భయంతో ధరలు పెంచడం, సౌకర్యాలను కుదించడం వంటి చర్యలు చేపట్టరు. భారాలకు భిన్నంగా సంక్షేమ చర్యలు సైతం చేబడతారు. దీనివల్ల కూడా ప్రజలకు లాభమే కదా. వాస్తవంగా ప్రతి ఏటా దేశంలో ఏదో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూ ఉంటేనే ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయి. మూడో వాదన ఎన్నికైన ప్రజాప్రతినిధులు తరచూ ఎన్నికల వలన అభివృద్ధిపై దృష్టి పెట్టలేకపోతున్నారన్నది. వాస్తవంగా గెలిచిన మరునాటి నుండే వచ్చే ఎన్నికలలో ఎలా గెలవాలన్నదే ప్రజాప్రతినిధులు ఆలోచిస్తూ ఉంటారు. ప్రజలను మంచి చేసుకుంటూ ఉంటారు. అందువల్ల ఎన్నికలు జరుగుతూ ఉంటేనే అభివృద్ధి చర్యలు చేపడతారు. అలాగే జమిలి ఎన్నికల ప్రతిపాదనలో స్థానిక సంస్థల ఎన్నికలను కూడా జతచేశారు. మన దేశంలో ప్రజల ప్రాధాన్యతలు వేర్వేరు స్థాయి ఎన్నికలలో వేర్వేరుగా ఉంటాయి. ఉదాహరణకు స్థానిక సంస్థల ఎన్నికలలో వీధిలైట్లు, మంచి నీటి సరఫరా, పౌర సేవలు వంటివి ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇక్కడ దేశ సమస్యలు, ఆయా దేశ నాయకుల ఛరిష్మా వంటివి పని చేయవు. అలాగే అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఆయా రాష్ట్రాలలోని శాంతి భద్రతలు, విద్య, వైద్యం, సంక్షేమం వంటి స్థానిక సమస్యలే ప్రధాన పాత్ర పోషిస్తాయి. పార్లమెంటు ఎన్నికలలో ఒక పార్టీ గెలిచి, వెంటనే జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మరో పార్టీ మహారాష్ట్ర, హర్యానా, కర్నాటక, ఢిల్లీ, కేరళ వంటి రాష్ట్రాలలో గెలవడం దీనికి నిదర్శనం. జమిలి ఎన్నికలలో కేంద్ర రాజకీయాలు ముందుకు వచ్చి, ఆచరణలో ప్రజల ఈ స్థానిక ఆకాంక్షలను ప్రతిబింబించవు. అందువల్ల జమిలి ఎన్నికల వలన మొట్టమొదట నష్టపోయేది ప్రాంతీయ పార్టీలే. దీనివల్ల అధికార కేంద్రీకరణ జరిగి ఫెడరలిజానికి విఘాతం కలుగుతుంది. నియంతృత్వానికి దారితీస్తుంది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. వీటికితోడు, దీనికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేసే అంత బలం నేడు మోదీ ప్రభుత్వానికి ఉందా అన్నది ప్రధాన అంశం. రాజ్యాంగ సవరణలు జరగాలంటే పార్లమెంటు ఉభయ సభలలో 2/3 వంతు సభ్యుల ఆమోదం కావాలి. అలాగే సగం రాష్ట్రాలలో సవరణలు అదే రెండొంతుల మెజారిటీతో ఆమోదం పొందాలి. మన లోక్‌సభలో 543 సభ్యులలో 362 మంది సభ్యుల ఆమోదం అవసరం. కానీ ఎన్డీయే కూటమి బలం 293. అంటే 69 తక్కువ. అలాగే రాజ్యసభలో 245 సభ్యులలో ఎన్డీయే బలం 125 మాత్రమే. రాజ్యాంగ సవరణకు ఇంకా 39 మంది సభ్యులు అవసరం. ఈ మద్దతు ప్రభుత్వం ఎలా సంపాదిస్తుంది అన్నది ప్రశ్న. వీటన్నింటికీ మించి అసలు ఒకేసారి ఎన్నికలు జరపగలిగేంత యంత్రాంగం ఎన్నికల కమిషన్ వద్ద ఉందా అన్నది పెద్ద ప్రశ్న. ఇటీవల వివిధ రాష్ట్రాలకు అనేక దశలలో ఎన్నికలు జరిపినప్పుడు ఒక సమాచారహక్కు ప్రశ్నకు సమాధానమిస్తూ, తమ వద్ద ఒకేసారి ఎన్నికలు జరపగలిగేంత పాలనాపర యంత్రాంగం, సెక్యూరిటీ, లాజిస్టిక్స్ వంటివి లేవని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఒక్క రాష్ట్రంలోనే జరపలేనివారు, ఇక దేశమంతా ఒకేసారి ఎలా జరపగలరు? ఇలా ఎన్నో అంశాలు, ఆటంకాలు ఉన్నా ఎందుకు మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికల అమలుకు అంత ఆరాటపడుతోంది అంటే%-% వారనుకున్నంత స్పీడుగా నయా ఉదారవాద ఆర్థిక విధానాల అమలుకు తరచూ ఎన్నికలు అవరోధంగా నిలుస్తున్నాయి. కార్పొరేట్ అనుకూల విధానాలు వారనుకున్న స్థాయిలో జరగడం లేదు. మతం పేరున ప్రజలను ఎంత రెచ్చగొట్టినా ఎన్నికలలో వారు ఆశించినంత ఫలితాలు రాలేదు. దీనితో ఇప్పుడు మరో కొత్తబాట పట్టారు. ఏ రకంగా చూసినా జమిలి ఎన్నికల ప్రతిపాదన వెనుక కార్పొరేట్, రాజకీయ ప్రయోజనాలే తప్ప, సామాన్యుల ప్రయోజనాలు ఇసుమంత కూడా కానరావు. ప్రభుత్వం ఇస్తున్న 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' వంటి ఆకర్షణీయ నినాదం మాటున ఉన్న అసలు లక్ష్యాలను, ప్రమాదాన్ని ప్రజలు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

# సిద్ధాంతం వేరు, సైన్స్ వేరు!

మార్క్స్ సిద్ధాంతాన్ని నమ్మి, దానిని సామాన్యులు సైతం సరళంగా అర్థం చేసుకోవడానికి వీలుగా మార్క్స్ రచనలను అనువదించి, కృషి చేసిన వారిలో రంగనాయకమ్మ ప్రథములు. ఎంతటి గొప్ప మేధావులైనా అప్పుడప్పుడూ తడబడతారు. 'కృత్రిమ మేధ: భ్రమలూ, వాస్తవాలు!' (ఫిబ్రవరి 20, -2025) అనే వ్యాసంలో ఇదే జరిగినట్లు అనిపించింది. కృత్రిమమేధ ఎన్నో పనులు చేస్తూ పెట్టుబడిదారులకు, వ్యాపారులకు లాభాలను గడించి పెడుతుందంటూ ఒక పది రకాల పనులను ఉదాహరించారు రంగనాయకమ్మ. నిజమే, కృత్రిమమేధ అనేది సైన్స్‌కు చెందిన ప్రక్రియ. సైన్స్ ఎప్పుడు కఠినమైన ప్రక్రియలను సరళం చేస్తుంది. మార్క్స్ ఉత్పత్తి %-% లాభాలు అంశాన్ని మిగులువిలువ సిద్ధాంతం కోణంలో చూసినట్లు మనం సైన్స్‌ను సైన్స్ అప్డేషన్ కోణంలో చూడాలి. అనేక సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాలు వచ్చాయి. కానీ ఉత్పత్తి ప్రక్రియలో మార్క్స్ వెలుగులోకి తెచ్చిన మిగులు విలువ సిద్ధాంతానికి ప్రత్యామ్నాయం లేదు, రాదు కూడా. సిద్ధాంతానికి ప్రత్యామ్నాయం రావచ్చు, రాకపోవచ్చు. సైన్స్‌కు మాత్రం ప్రత్యామ్నాయం ఉండదు, కేవలం అప్‌గ్రేడేషన్ మాత్రమే ఉంటుంది. అలా వచ్చిందే కృత్రిమమేధ. కృత్రిమమేధపై పెట్టుబడి లాభం రంగనాయకమ్మ కోణంలో చూద్దాం. ఫ్రెంచ్ ఆర్థికవేత్త జెబి సే సూత్రం ప్రకారం- "సప్లయ్ తనకు తానే తన డిమాండ్ సృష్టించుకుంటుంది". ఈ సిద్ధాంతం ప్రకారం పెట్టుబడిదారుల విపరీత లాభాపేక్షతో ఉత్పత్తిలో యాంత్రీకరణ ప్రవేశపెట్టడం వల్ల ఉత్పత్తులు పెరిగి లాభాలు రావాలి. కానీ పారిశ్రామిక చరిత్రలో ఇలా జరగలేదు. యంత్రాల ద్వారా డిమాండ్‌ను మించి మిగులు ఉత్పత్తులు పెరగడంతో అమ్మకాలు లేవు. నష్టాలపాలైన పెట్టుబడిదారులు ఫ్యాక్టరీలను నడపకపోవడం వలన కార్మికులు ఉపాధి కోల్పోయారు. లాభాల ఆశతో విపరీత ఉత్పత్తితో పెట్టుబడిదారులకు లాభాలు వస్తాయనేది కూడా ఒక భ్రమ అని ప్రపంచవ్యాప్తంగా 1928-33 మధ్య వచ్చిన ఆర్థికమాంద్య పరిస్థితులు రుజువు చేసినవి. కార్ల్ మార్క్స్ యాంత్రీకరణ వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికవర్గం పెట్టుబడిదారీ వ్యవస్థపై తిరుగుబాటు చేస్తుందన్నారు. యాంత్రీకరణ వలన మిగులు ఉత్పత్తితో నష్టాల పాలైన పెట్టుబడిదారులు, వేతనాలు చెల్లించలేని స్థితిలో కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించినప్పటికీ, ఎక్కడా మార్క్స్ చెప్పినట్టు కార్మికులు తిరుగుబాటు చేయలేదు. ఆనాటి ఆర్థికమాంద్య ఉపద్రవం నుండి పెట్టుబడిదారులను కాపాడి వారికి లాభాల మార్గం చూపి ఆర్థిక వ్యవస్థను బయటపడేయడానికి కృషిచేసిన వారిలో ఆర్థర్ సిసిల్ పిగూ ఒకరు. ఆయన చెప్పిన వేతనాల తగ్గింపు సిద్ధాంతం (వేజ్ కట్ పాలసీ), ఇటు లాభాలను గాని అటు డిమాండ్‌ను కానీ పెంచలేకపోయింది. ఇక్కడ ఆచరణలో జెబి సే, కార్ల్ మార్క్స్, ఆర్థర్ సిసిల్ పిగూ సిద్ధాంతాలు మూడూ విఫలం అయినాయి.




ప్రపంచం తీవ్రమైన ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు బ్రిటిష్ ఆర్థికవేత్త జె.ఎమ్. కీన్స్ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం జోక్యం చేసుకొని పని సృష్టించాలని, తద్వారా ప్రజల్లో కొనుగోలుశక్తి పెరిగి వస్తువులకు డిమాండ్ ఏర్పడి పరిశ్రమలు పునఃప్రారంభం అవుతాయని, ఇందుకుగాను ప్రభుత్వాలు రాబడిని మించి వ్యయం చేయాలంటూ లోటుబడ్జెట్ విధానాన్ని సూచించాడు. నేటికీ అనేక దేశాలు రాబడికి మించి వ్యయం చేస్తున్నాయి. ఈ అంశాలను బట్టి ఒక సిద్ధాంతం విఫలమైనప్పుడు నష్టనివారణకు ప్రత్యామ్నాయ సిద్ధాంతం కూడా వస్తుంది అనేది రుజువైంది. భారతదేశంలో వ్యవసాయరంగంలో ట్రాక్టర్ లాంటి యంత్రాల వినియోగం లేకుంటే ఇప్పటి జనాభాకు సరిపడా ఆహారధాన్యాల ఉత్పత్తిలేక సగం మంది ఆకలితో చచ్చిపోయేవారు. జనాభా ఇంతగా పెరిగినా గ్రామాల్లో కూలీల కొరత స్పష్టంగా కనపడుతున్నది. యంత్రీకరణను వ్యతిరేకిస్తూ, శ్రామికులకు పనిలేదని వాపోయేవారు తెలంగాణ పల్లెలను చూస్తే బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల నుండి వ్యవసాయకూలీల వలసలను గమనించవచ్చు. వ్యవసాయరంగంలో సాంకేతిక పరిజ్ఞానం సృష్టిస్తున్న ఉత్పత్తి ఫలాలు ఎన్నో ఉన్నాయి. మహారాష్ట్రలో బారామతి ప్రాంతంలో మైక్రోసాఫ్ట్ వ్యవసాయ పరిశోధనలు చేస్తున్నది. ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో లేని, నీటిఎద్దడి కలిగిన మారుమూల పల్లెల్లో కృత్రిమమేధను ఉపయోగిస్తూ పంటలకు ఆశిస్తున్న తెగుళ్ళను గుర్తించి సకాలంలో నివారణ చర్యలను చేపట్టి వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకొంటున్నారు. జన్యువుల రహస్యం ఛేదించి, కణనిర్మాణం గుట్టును పసిగట్టి, జీనోమ్ మ్యాప్ రూపుదిద్దిన మానవుడు, శిశువు పిండదశలో ఉన్నప్పుడే ఏ జన్యువు లోపంతో ఏ రకమైన వ్యాధులు వస్తాయో గుర్తించి జన్యువులోపాలను సరిచేయగలుగుతున్నాడు. ఇలా సైన్స్ సృష్టించిన అద్భుతాలు ఎన్నెన్నో ఉన్నాయి. సాధారణ మొబైల్ స్థానంలో ఆండ్రాయిడ్ మొబైల్ వచ్చిన తర్వాత వాచ్, కెమెరా, టేప్ రికార్డర్ వంటి ఎన్నో పరికరాల ఉపయోగం తగ్గింది. అంతమాత్రాన ఆండ్రాయిడ్ మొబైల్ నిరుద్యోగం సృష్టిస్తున్నదని దాని వాడకం నిలిపివేయలేం కదా. కృత్రిమమేధ వల్ల పెట్టుబడిదారులకు విపరీత లాభాలు వస్తాయనేది ఒక భ్రమ. కేవలం అది ఒక దశ మాత్రమే. మళ్ళీ దానిలో అప్‌గ్రేడేషన్ ఉండనే ఉంటుంది. మొత్తం మానవ పరిణామ క్రమమంతా కఠినత్వం నుంచి సరళత్వం వైపు ప్రయాణం మాత్రమే. పరిశోధనలన్నీ పెట్టుబడి లేకుండా జరగవు. పెట్టుబడి పెట్టేవారు లాభం తప్పక ఆశిస్తారు. ఆశ లేకపోతే ప్రగతికి ఆస్కారం లేదు. సైన్స్ ఏ వర్గ ప్రయోజనాలకు ఉపయోగపడుతుందనే వాదన అర్థరహితం. సైన్స్ సార్వజనీనమైంది. కృత్రిమమేధ పనితీరు పట్ల అనుమానాలు, భయాలు అర్థరహితం.

# శశి థరూర్ రాజకీయ ప్రస్థానం ఎటు?

'కాంగ్రెస్‌కు నా సేవలు అవసరం లేకపోతే నాకు ఇంకా బోలెడు వ్యాపకాలు, వ్యాసంగాలు ఉన్నాయి' అని శశి థరూర్ ఒక మలయాళీ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించారు. తీవ్ర భావావేశాలను పురిగొల్పే అధునాతన సామాజిక మాధ్యమాల యుగంలో వివాదాలు భగ్గుమనేందుకు ఒకే ఒక్క ట్వీట్, 20 సెకన్ల సౌండ్ బైట్ సరిపోవా? కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను చెప్పిన దానికి లేదా చెప్పని దానికి పార్టీలో వివాదాస్పదుడు అయ్యారు. వివాదాలకు కేంద్రం కావడం శశి థరూర్‌కు ఇదే మొదటిసారి కాదు. ప్రతిష్ఠాత్మక సాహిత్య అకాడమీ పురస్కారాన్ని పొందిన థరూర్ క్రియాశీల రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా తనకు గ్రంథ రచన, ఉపన్యాసాలు వెలువరించడం మొదలైన వ్యాపకాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన తీరు తెన్నులు కాంగ్రెస్ నుంచి నిష్క్రమించనున్నారా అనే అనుమానాలను రేకెత్తిస్తోంది. థరూర్ పార్టీ మారనున్నారా అన్నది పలువురి మాటా మంతీలో చర్చనీయాంశమైపోయింది. కేరళ ముఖ్యమంత్రి పదవి అభ్యర్థిగా తనను ప్రకటించాలని పార్టీ నాయకత్వానికి నచ్చచెప్పడానికి థరూర్ ప్రయత్నిస్తున్న సందర్భంలో ఈ సంచలనాత్మక పరిణామాలు చోటుచేసుకున్నాయి. టీవలి సంవత్సరాలలో భారత పూరాతన రాజకీయ పక్షం నుంచి బయటకు వెళ్లిపోయిన ప్రముఖ నాయకుల జాబితా చిన్నదేమీ కాదు. వారిలో అత్యధికులు భారతీయ జనతా పార్టీ లేదా ఆ పార్టీ నాయకత్వంలోని కూటమిలో చేరారు. ప్రజాహితం కంటే అధికార పరిమళాల ఆస్వాదనే ఈనాటి రాజకీయవేత్తల పరమ లక్ష్యం కదా. ఇలా కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన వారిలో జ్యోతిరాదిత్య సింధియా, జితిన్ ప్రసాద, మిలింద్ దేవరా మొదలైన వారికి కాంగ్రెస్ ప్రథమ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారే అయినా పార్టీ నుంచి వెళ్లిపోవడానికే నిర్ణయించుకున్నారు. హిమంత బిశ్వశర్మ, కెప్టెన్ అమరీందర్‌సింగ్ లాంటి వారు పార్టీ అంతర్గత అధికార రాజకీయాలలో తాము తప్పుడు పక్షం వైపు ఉన్నామని గ్రహించిన తరువాత అనివార్యంగా కాంగ్రెస్ నుంచి నిష్క్రమించారు. భారత జాతీయ కాంగ్రెస్ దశాబ్దాలుగా విధేయంగా ఉన్న కార్యకర్తలు, అభిమానులు అసంఖ్యాకంగా ఉన్నారు. అయితే వారంతా అప్రసిద్ధులు. కాంగ్రెస్‌కు సరైన నాయకత్వం లేదని, మునిగిపోతున్న పడవలా పార్టీ తయారయిందని గ్రహించిన ఆ అనామక కార్యకర్తలు, మద్దతుదారులు నిశ్శబ్దంగా వేరే పార్టీలకు వెళ్లిపోయారు. శశి థరూర్ విషయం భిన్నమైనది. మొదటి నుంచి ఆయన సంప్రదాయ కాంగ్రెస్‌వాది కాదు. రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కూడా కాదు. గాంధీ కుటుంబానికి సన్నిహితుడూ కాదు. స్వయం కృషితో కాంగ్రెస్‌లోను, ప్రజా జీవితంలోను సమున్నతంగా ఎదిగిన వ్యక్తి. సౌమ్యుడు, స్ఫుటంగా భావవ్యక్తీకరణ చేయగల ఈ మాజీ ఐక్యరాజ్యసమితి దౌత్యవేత్త భారత రాజకీయాలలో అంతకంతకూ కనుమరుగైపోతున్న ఒక విశిష్ట కోవకు ప్రతినిధి. విద్వత్తు, విధ్యుక్త ధర్మ నిర్వహణ పట్ల అచంచల అంకితభావం, మేధో నైపుణ్యాలు పుష్కలంగా ఉన్న శశి థరూర్ స్వయం కృషితో ఎదిగిన ప్రతిభావంతుడు. ఐక్యరాజ్యసమితి సహాయ ప్రధాన కార్యదర్శి పదవిని విడనాడి క్రియాశీల రాజకీయాలలోకి ప్రవేశించినప్పుడు చాలా మంది ఆయన్ను వెటకరించారు. ఆయన రాజకీయ ఆకాంక్షలు ఫలించవని, విఫల రాజకీయవేత్తగా ఆయన త్వరలోనే రాజకీయాల నుంచి తప్పుకోవడం ఖాయమని పలువురు గట్టిగా అభిప్రాయపడ్డారు. ఆంగ్లేయుడలా ఆంగ్ల భాషను మాట్లాడగల నేర్పు, అధునాతన భావ సంపద, ఆకర్షణీయమైన వ్యక్తిగత జీవితం, వైయక్తిక విలక్షణ జీవనశైలి ఉన్న థరూర్ భారతదేశ సంప్రదాయ రాజకీయ వాతావరణంలో రాణించే అవకాశం లేదని ఎంతో మంది భావించారు. వ్యక్తిగత జీవితంలోను, రాజకీయ జీవితంలోను తుఫానులు అన్నిటినీ తట్టుకుని తిరువనంతపురం నుంచి నాలుగుసార్లు వరుసగా లోక్‌సభకు థరూర్ ఎన్నికయ్యారు. వామపక్షాల ప్రాబల్యం, బీజేపీ అత్యంత క్రియాశీలంగా ఉన్న నియోజకవర్గం నుంచి థరూర్ వరుసగా నాలుగు సార్లు అనితర సాధ్యంగా ఎన్నికయ్యారు. ఎన్నో ప్రతికూలతలను ఎదుర్కొని ఆయన కాంగ్రెస్‌లో తన కంటూ ఒక స్థానాన్ని సాధించుకున్నారు. యథాతథ పరిస్థితులను సవాల్ చేశారు. 2022లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ పడడం అందుకొక నిదర్శనం. పార్టీ ప్రథమ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు లేకపోయినప్పటికీ పార్టీలో ప్రముఖంగా వెలుగొందడంలో విజయవంతమైన 'బయటి వ్యక్తుల'లో థరూర్ ఒకరన్న వాస్తవాన్ని ఎవరూ కొట్టివేయలేరు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు ఆయన పార్టీ ప్రముఖుల నుంచి ఎటువంటి వ్యతిరేకతను ఎదుర్కొన్నారో నేను నా పుస్తకం '2024: %ష్షవ జశ్రీవ్‌ఱశీఐ ఙ్షుష్ రాలఱఙ్శఱశీఐంఏం ×ఐఅఱaఁ%'లో వివరంగా రాశాను. శశి థరూర్ ప్రచార సభలకు దూరంగా ఉండాలని అన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రతినిధులను ఏఐసీసీలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నవారు ఆదేశించారు. అయినప్పటికీ థరూర్‌కు 1000కి పైగా ఓట్లు లభించడం పార్టీ శ్రేణుల్లో ఆయనకు, ఊహించిన దాని కంటే ఎక్కువ మద్దతు ఉన్నదని స్పష్టమయింది. థరూర్‌తో సమస్యేమిటంటే ఆయన్ని ఏ 'శిబిరం'కు చెందినవాడుగా పరిగణించలేము. ఆయన మేధావి. కాంగ్రెస్ ముఠాలు, ఒకే ప్రయోజనాలున్న వ్యక్తుల బృందాలలో ఆయన ఉండలేరు. సాహిత్య ఉత్సవాలు, మేధో చర్చలలో మాత్రమే ఆయన ఉత్సాహంగా ఉండగలుగుతారు, సంపూర్ణంగా నిమగ్నమవుతారు. కాంగ్రెస్ నాయకత్వంలో మార్పునకు డిమాండ్ చేసిన జీ23లో సభ్యుడుగా ఆయన పేరు బయటకు వచ్చినప్పుడు కూడా కాంగ్రెస్‌లో తిరుగుబాటును ప్రోత్సహిస్తున్న వ్యక్తిగా ఆయన్ని చూడడం సాధ్యం కాలేదు. ఆయన వ్యవహార శైలి పూర్తిగా వైయక్తికమైనది. ఆర్థిక వ్యవహారాలలోగానీ, విదేశాంగ విధానానికి సంబంధించి గానీ మోదీ సర్కార్ నిర్ణయాలకు థరూర్ మద్దతునిచ్చిన ప్రతిసారీ, మోదీ%-% బీజేపీ%-%అరెస్సెస్‌పై 'యుద్ధం' చేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఆయన పార్టీ విధేయతను అనుమానిస్తున్నారు. పార్టీ విధానాలకు భిన్నమైన అభిప్రాయాలను సహించే పరిణతి మన రాజకీయ వ్యవస్థలలో పూర్తిగా కొరవడింది మరి. నిజమైన ప్రజాస్వామిక పార్టీ విధేయుల, భజనపరుల సంఘంగా పరిమితమైపోవడం సమంజసమేనా? శోచనీయమైన విషయమేమిటంటే మన రాజకీయ పార్టీలు అన్నీ అదే విధంగా ఉన్నాయి. కనుకనే థరూర్ లాంటి ఆలోచనాపరులైన నాయకులు పార్టీలో అంతర్గత విమర్శలకు గురవుతున్నారు. విద్వూరమైన విషయమేమిటంటే అటువంటి పరిస్థితులకు తలొగ్గకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నందునే థరూర్ పార్టీకి కాకపోయినా ఓటర్లకు ఆదరపాత్రుడు, ఆకర్షణీయమైన నాయకుడు అయ్యారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ పట్టణ ప్రాంత మధ్యతరగతి ప్రజల మద్దతును గణనీయంగా కోల్పోయింది. ఎంతకూ తన భావజాల పరిమితులలోనే ఉండిపోతున్న కారణంగా ఏ పార్టీకి స్థిర విధేయత చూపని ఓటర్లను ఆకట్టుకోవడంలో కాంగ్రెస్ విఫలమవుతోంది. అటువంటి ఓటర్లు మార్పును సాధించే సానుకూల ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారు. శశి థరూర్ నెహ్రూవియన్ లౌకికవాది. తాను నెహ్రూవాద్ పంథానే ఆయన బాహాటంగా ప్రకటించారు. బీజేపీ హిందూత్వ భావనను సవాల్ చేశారు. ఆర్థిక వ్యవహారాలలో ఉదారవాద విధానాలకు మద్దతునిచ్చారు. ప్రజలలో మతపరమైన చీలికలు సృష్టించే హిందూత్వ రాజకీయాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే వామపక్షాల నిస్సార స్థానికస్తు విధానాలనూ విమర్శించారు. శశి థరూర్‌లోని ఈ విలక్షణతల కారణంగానే కేరళలో కాంగ్రెస్ 'ముఖం'గా ప్రజల మనస్సుల్లో సుప్రతిష్ఠితం చేసేందుకు సరైన వ్యక్తి అని ఘంటాపథంగా చెప్పవచ్చు. అందునా ఎన్నికలలో విజయానికి సంప్రదాయక మద్దతుదారుల ఓట్లే కాకుండా అనిశ్చిత వైఖరితో ఉండే ఓటర్ల మద్దతు పొందడం కూడా కీలకంగా ఉన్న కేరళలో థరూర్ లాంటి నేత పార్టీకి ఎంతైనా అవసరం. నిజమైన ప్రజాస్వామిక పార్టీ తదుపరి రెండు సంవత్సరాలలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ తన సొంత శక్తి సామర్థ్యాలతో విజయం సాధించగల అవకాశమున్న రాష్ట్రం కేరళనేని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈ దృష్ట్యా శశి థరూర్ వంటి నవీన నాయకుడిని పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం కాంగ్రెస్‌కే ప్రయోజనకరం. అయితే తప్పుడు నిర్ణయాలతో తనను తాను ఓడించుకోవడంలో కాంగ్రెస్ శక్తి సామర్థ్యాలను తక్కువగా అంచనావేయగలమా?!

# అట్టహాసంగా సర్ మౌంట్ 7వ వార్షికోత్సవ వేడుకలు..








### అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు..

**ఉప్పల్,మార్చి 03 (సూర్యరేఖ)**సర్ మౌంట్ స్కూల్ 7 వ వార్షికోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి.బొమ్మకు బాలయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక, వెస్టన్, గ్రూప్ డాన్సులు,సమాజ సందేశాలతో కూడిన నృత్యాలతో అదరగొట్టారు.ఈ వార్షిక ఉత్సవాలలో భాగంగా చైర్మన్ బాణాల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ. పిల్లలకు క్రమశిక్షణ, చదువులతోపాటు వారిలో దాగి ఉన్న అన్ని కళలను బయటకు తీసి విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దమే మా సర్ మౌంట్ ధ్యేయం అన్నారు.పిల్లలకు స్కూల్ విద్యాభ్యాసం ముగిసిన తర్వాత కూడా తమపై చదువులకు కావలసిన నిరంతరం మార్గ నిర్దేశం చేస్తానని,వారిని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో కావాల్సిన మెలుకువలు,సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి,ఉప్పల్ మండల ఎంఈఓ ఆర్ రామారావు ,ట్రస్మా మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ జే.నాగరాజు,ప్రెస్ ప్రతినిధులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్టిసి కార్మికులను వేధిస్తున్న డిఎం ను సస్పెండ్ చేయాలి

**కార్మికులపై పని భారం తగ్గించాలి,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు కార్మికుల మొర**



**బెల్లంపల్లి,మార్చి 03 (సూర్యరేఖ)** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపోలో పని చేస్తున్న కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న డిపో మేనేజర్ విశ్వనాథ్ ను సస్పెండ్ చేయాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,ఆర్ టి సి కార్మిక సంఘం నాయకులు కె.ఎస్.రావు డిమాండు చేశారు. ఆర్ టి సి కార్మికులతో కలిసి కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆసిఫాబాద్ డిపోలో పని చేస్తున్న కార్మికులపై భారం పెంచి వేధింపులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ వెళ్ళే సర్వీసులను నడిపితే మూడు రోజుల పని దినాలుగా ఉన్న దానిని రెండు రోజులకు కుదించే కుట్ర చేస్తున్నారని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ పెరుతో పని చేయని మిశన్ ద్వారా టెస్ట్ చేసి కార్మికులపై తప్పుడు నివేదికలు ఇచ్చి సస్పెండ్ చేయడం,సర్వీస్ నుండి రిమూవల్ చేయడం చేస్తున్నారని విమర్శించారు.రెండు సంవత్సరాల్లో 216 మంది కార్మికులను సస్పెండ్,రిమూవల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సొలొమాన్,ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ వేధింపులు ఆపాలని,ఆర్ ఎంను ట్రాన్స్ఫర్ చేయాలని,డిఎం విశ్వనాథ్ ను సస్పెండ్ చేయాలని విన్నవించగా,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారని, ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని ఏమాజి తెలిపారు. కేంద్ర మంత్రినీకలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి,ఆర్ టి సి కార్మికులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ వాళ్ల నుండి విముక్తి కల్పించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ..

### ఆంధ్ర పాలకుల నుండి తెలంగాణ తెచ్చిన మహెూన్నతమైన వ్యక్తి కేసీఆర్..

### నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకుల ఆవేదన




**నిజాంపేట,మార్చి03(సూర్యరేఖ)** బ్రిటిష్ వాళ్ల నుండి కొట్లాడి భారతదేశాన్ని తీసుకొచ్చిన ఘనత మహాత్మా గాంధీజీకి దక్కింది. అలాగే ఆంధ్ర పాలకుల నుండి విముక్తి కలగాలని తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన మహెూన్నతుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నూతన మండలాలు ఏర్పడాయి. నూతనంగా ఏర్పడ్డ నిజాంపేట మండలానికి ఏ ప్రభుత్వ ప్రైవేట్,కార్యక్రమాలకైనప్పటికీ రామాయంపేట కాంగ్రెస్ నాయకులు నిజాంపేట మండలానికి వచ్చి పెత్తనం చేయడం నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులకు శనిగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు.నిజాంపేట మండలంలో రామాయంపేట నాయకుల పెత్తనం ఏంటని వారిలో వారే మనోవేదన గురవుతున్నారు.మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా నిజాంపేట మండల ఓటర్ల,మండల నాయకులపై వివక్ష చూపడంతో పెద్ద ఎత్తున ఆందోళనకు దారి తీసింది.నిజాంపేట మండలంలో ఎమ్మెల్యే రోహిత్ రావు పర్యటన ఉందంటే చాలు రామాయంపేట నాయకులు ముందుగా నిలబడుతూ స్థానికులకు ఎమ్మెల్యేను కలిసి తమ కష్టాలను చెపుదాం అనుకుంటే అవకాశాన్ని కల్పించకుండా చేస్తున్నారని గ్రామాలలో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులకు ఇవ్వని విలువలు పార్టీలో కొత్తగా చేరిన వారికి ఇవ్వడంతో సీనియర్ నాయకులు మనస్థాపానికి గురవుతున్నారు. నిజాంపేటలో పార్టీకి సంబంధించి ప్రోగ్రామ్ లలో రామాయంపేట నాయకులు రావడం ఏమిటని.? నిజాంపేట నాయకులు ఒకరినికొకరు విమర్శించుకుంటున్నారు.నిజాంపేట,నస్కల్ బిటి రోడ్డు పనుల ప్రారంభంలో స్థానిక కాంగ్రెస్ నాయకుల కంటే ముందుగానే రామాయంపేట కాంగ్రెస్ నాయకులు రావడం ఏమిటని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు బహిరంగంగానే ఒకరికి ఒకరు ప్రశ్నించుకున్నారు.ఈ విధంగా నిజాంపేట మండలంపై రామాయంపేట కాంగ్రెస్ నాయకులు ఏదో విధంగా పెత్తనం చెలాయిస్తూ గడపడం అనేది రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర అన్యాయం చేకూరుతుందని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి విషయంపై త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,ల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## నూతన మెడికల్ షాప్ ను సందర్శించిన ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్




**బెల్లంపల్లి మార్చి 03 (సూర్యరేఖ)** బెల్లంపల్లి 13వ వార్డు గాంధీనగర్ బుగ్గ కమాన్ పక్కన ఏర్పాటు చేసిన నూతన మెడికల్ షాప్ ను ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ సందర్శించారు.అనంతరం ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ. నూతన మెడికల్ గాంధీనగర్ 13వ వార్డు ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.శ్రీ దుర్గా మెడికల్ షాప్ కు 13వ వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.ఈ సందర్భంగా మెడికల్ షాప్ యాజమాన్యం ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ కు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అవునూరి వెంకటేష్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ కాస్ట్ గనుల ఏర్పాటు విరమించుకోవాలని వినతి..

**టీఎన్టియుసి నాయకుడు టి.మని రామ్ సింగ్,జేఏసీ నాయకులు**



**బెల్లంపల్లి,మార్చి 03(సూర్యరేఖ)** బెల్లంపల్లి శాంతిఖని,శ్రావణ్ పల్లి ఓపెన్ కాస్ట్ గనుల ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకోవాలని జేఏసీ పోరాట కమిటీ నాయకులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. నాయకుడు మణిరాంసింగ్ మాట్లాడుతూ...పట్టణం, చుట్టుపక్కల దాదాపు 15 గ్రామాల ప్రజల బ్రతుకుతెరువు ఇబ్బందికి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు వచ్చే అండర్ గ్రౌండ్ గనులు ప్రారంభించాలన్నారు.లేనియెడల ప్రజలకు ఏకం చేసి పోరాటం చేసిన సరే ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు,టిఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో ముమ్మరంగా వాహనాల తనిఖీ...




**నిజాంపేట,మార్చి03(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలని,రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయిబాబా,రజాక్, బన్సీలాల్,నరహరి,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట నుండి మెదక్ కు బైక్ ర్యాలీ..




**నిజాంపేట,మార్చి 03 (సూర్యరేఖ)** మెదక్ మాజీ కౌన్సిలర్ వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట మండల కేంద్రం నుండి సోమవారం కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున మెదక్ కు బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా మెదక్ లో భారీ ఎత్తున నిర్వహించే బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు నిజాంపేట మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్తున్నామన్నారు.పుట్టినరోజు వేడుకలు వెంకట రమణ మరెన్నో జరుపుకోవాలని, నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆకాంక్షిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్,మహేందర్ రెడ్డి,భాస్కర్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి, కాస రాజేశం,చింతల నాగరాజు,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ గిరిజన బస్తీలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





## హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ చొరవతో గ్రంథాలయం ఏర్పాటు..

**ఉప్పల్,మార్చి 03 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ ప్రత్యేక చొరవతో డివిజన్లోని గాంధీ గిరిజన బస్తీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వెరిక్స్ అనలాటిక్స్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో సుమారు రెండు లక్షల రూపాయలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,లు మాట్లాడుతూ... సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా,ప్రజలకు మేలుకోలిపె జాగృతజ్యోతులుగా సమాజానికి మార్గదర్శకాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయాలు దేవలయాలతో సమానమని మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను అధునీకరించాలని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని వారు సూచించారు. అనంతరం హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ...ఈ గ్రంథాలయం పోటీ పరీక్షలు రాసేవారికి విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని,వారికి మెరుగైన ఉద్యోగాలు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెరిక్స్ అనలా టిక్స్ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ సంద్రీ,సూర్య ప్రకాష్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,నవీన్,దినేష్,వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్, బిజెపి నాయకులు సంజయ్ పటేల్,న్యాలకొండ సుమన్ రావు,ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, బండి పద్మ,జిల్లెల్ల రవీందర్ రెడ్డి,గడ్డం సాయి కిరణ్, బోమ్మగోని రఘుపతి గౌడ్, భానోత్ పడతియ నాయక్, కనావత్ రాజునాయక్, రమేష్ నాయక్,అల్కాపురి సురేష్,కట్ట భాస్కర్,జిల్లా శ్రీనివాస్, హరిబాబు,పెంటవల్లి వెంకన్న, పీసరి శంకర్, పారుపల్లి హనుమంతారావు,అవుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, వెంకట్ సాయి,సాదినేని గీత, కొండేరు స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని..అధికారులకు ఆదేశించిన..మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్.





**కొల్చారం,మార్చి 03(సూర్యరేఖ)** క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచారం,రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే ఎన్.కెనాల్ కాలువను,దానికి సంబంధించిన పిల్లకాలువల ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు.ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు.ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్ - చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని చెప్పారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఇ శ్రీనివాసరావు,ఏఈ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



# చిలుకానగర్ ఎస్సీ మాదిగ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులుగా విబి నరసింహ ఎన్నిక.





**ఉప్పల్,మార్చి 03 (సూర్యరేఖ)**చిలుకనగర్ ఎస్సీ మాదిగ సంక్షేమ సేవా సంఘంకు ఎన్నికల నిర్వహించారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తారు.2025 - 2027 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షులుగా వి.బి.నరసింహ,గౌరవ అధ్యక్షులుగా శామీర్ పేట్ చంద్రయ్య,ఉపాధ్యక్షులుగా మొగిలిపాక రామచందర్, జోగు రామ్ నర్సయ్య,ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అంతకల్లా అశోక్,సంయుక్త కార్యదర్శి గండి నర్సింగరావు,జోగు సుదర్శన్ కోశాధికారిగా పల్లాటి రమేష్, ఉపకోశాధికారిగా సుక్క హరిబాబు,సలహాదారులుగా బొల్లం లక్ష్మణ్,రామ్ చర్ల బలరాం,మారపాక నాగయ్య,లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా భీ.విద్యాసాగర్ గండి కృష్ణ,పి.నాగార్జున సభ్యతి సతీష్లు వ్యవహరించగా ఎన్నికల కమిషనర్ గా చుక్కా పరశురాం,లు వ్యవహరించారు.నూతన అధ్యక్షులుగా ఎన్నికైన విబి నరసింహ మాట్లాడుతూ...సంఘం అభివృద్ధి కోసం శాసశక్తులకు కృషి చేస్తానని,సంఘ సభ్యులందరినీ కలుపుకుపోయి ముందుకు వెళ్తానన్నారు.సంఘంలోని సభ్యులకు ఏ ఆపద వచ్చిన ముందుండి సహకరించి పరిష్కరిస్తానన్నారు. సంఘంలోని సభ్యుల సూచనలు సలహాలు తీసుకొని అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు.

## ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది.




**కొల్చారం,మార్చి 03 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 373 సర్వేనెంబర్లో కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న విషయం తెలిసిన కొల్చారం మండల రెవెన్యూ అధికారులు సోమవారం కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలించి అట్టి భూమిలో ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది. రాంపూర్ గ్రామ శివారులో గల తేనెల కుంట 4-20 గుంటలు,కప్పల కుంట 4 - ఎకరాలు,ప్రభుత్వ స్థలం 4 - ఎకరాలు,మొత్తం 12 ఎకరాల 20 గుంటల భూమిని కొల్చారం రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకొని సూచిక బోర్డ్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది, కానిస్టేబుల్ కిరణ్ కుమార్,రాంపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్



**శివంపేట,మార్చి 03 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండల పిల్లుట్ల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.జోగు రాములు వారి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.అదే గ్రామానికి చెందిన అపూర్వమైన సేవలందించి అందరి గుండెల్లో చిరుప్రాయంగా నిలిచిన రెడ్డిపల్లి రామవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య,గుల్లయ్యగారి కిష్టయ్య,బోను లింగం,పిల్లి సత్తయ్య,బోను శ్రీనివాస్, కొత్తపల్లి నాగరాజు,బండారి శ్రీకాంత్,కానుకుంట కృష్ణ,మొనగారి మైసయ్య,ముంద్రాతి వెంకటేష్,తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు పాటల నిరాజనంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్..



**శివంపేట,మార్చి 03 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా శివంపేట మండలం మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ రవీంద్ర భారతి స్టేడియంలో పాల్గొనడం జరిగింది.ప్రజా పాలన పాటల నిరంజనంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించి,బిసి కుల గణన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాలనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## చెరువులో పడి వ్యక్తి మృతి..



**శివంపేట,మార్చి 03 (సూర్యరేఖ)** ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి చెరువులో శవమై తెలున ఘటన శివంపేట్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శివంపేట మండలంలోని బిజిలి పూర్ గ్రామానికి చెందిన నెల్లూరు సాయిలు (29) శనివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో శవమై కనిపించాడు.మద్యం మత్తులో చేపల వేటకు వెళ్లి ఉంటాడని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య విగ్రహ ప్రతిష్ఠాపన








**భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందండి..**

**ఆలయ పూజారి సతీష్ భవాని**

**మందమర్రి,మార్చి 03 (సూర్యరేఖ)**పట్టణంలోని పాత బస్టాండ్,బురదగూడెంకు మధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయంలో మంగళ, బుధ, గురువారాలలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు జరుగుతున్నాయని,ఇట్టి మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ పూజారి సతీష్ భవాని కోరారు.సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పట్టణంలో నూతనంగా నిర్వహించిన కామాఖ్య ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఆరు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలలో పాల్గొంటే ఎంతో పుణ్యం లభిస్తుందని, గత 12 జన్మలలో చేసిన పాపాలు తొలగిపోతాయని సూచించారు. శివరాత్రి పర్వదినం నుండి మూడు రోజులపాటు తాంత్రిక సాంప్రదాయంలో తర్వాత మూడు రోజులు వైదిక సంప్రదాయంలో పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఎవరైనా నాలుగు ఐదు ఆరు తారికులలో వైదిక సాంప్రదాయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ నెల 6వ తారీఖున బ్రహ్మ ముహూర్తంలో ఉదయం నాలుగు గంటలకు ఆలయంలో యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ స్థాపన,అనంతరం 11 గంటలకు మహా కుంభాభిషేకం,మహా పూర్ణాహుతి, బలి ప్రధానం అనంతరం అన్న సంతర్పణ నిర్వహించడం జరుగుతుందన్నారు.మూడు రోజులపాటు అత్యంత వైభవంగా భక్తి ప్రవృత్తులతో నిర్వహించనున్న కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కరుణా కటాక్షాలు పొందాలని ఆలయ పూజారి సతీష్ భవాని కోరారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తున్నాం..






**ప్రజావాణికి 3 ఫిర్యాదులు..**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్**

**రాజేంద్రనగర్,మార్చి 03** ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలోని కమిషనర్ ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో మూడు విన్నపాలు రాగా,పరిష్కారానికై ఆయా విభాగాలకు పంపించారు.ఇంజనీరింగ్ భాగానికి చెందిన రెండు ఫిర్యాదులు,పారిశుద్ధ్య విభాగానికి చెందిన ఒక్క ఫిర్యాదులు అందాయని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమకు అందిన ఫిర్యాదులను పరిశీలించి వాటిని తక్షణమే పూర్తి చేస్తున్నామని తెలిపారు.ఇప్పటి వరకు అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాలకు పంపించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు.ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రజలు ప్రజావాణిని వినియోగించుకోవాలని సూచించారు.ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# దివంగత హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత..





## జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్,మార్చి 03(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వీరప్ప హెచ్ సి- 1160 అనారోగ్యం కారణంగా గత ఏడాది 27 నవంబర్ నెలలో మృతి చెందాడు.హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భార్య నాగప్పగారి బుజ్జమ్మకు భద్రత ద్వారా విడుదలైన రూ.8 లక్షలు ఎక్స్‌గ్రేషియా,విడో ఫండ్ రూ.10 వేలు,కార్పస్ ఫండ్ రూ.50 వేల చెక్ రూపంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దివంగత పోలీస్ అధికారి కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబనికి పోలీస్ శాఖ అండ ఎల్లప్పుడు ఉంటుంది అని తెలియజేశారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతరా బెనిఫిట్లను తక్షణమే అందేవిదంగా ఏర్పాట్లు గావిస్తున్నామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు ఎస్పీ ఎస్. మహేందర్,ఏవో మణి,సూపరిడెంట్ అనురాధ, జూనియర్ అసిస్టెంట్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



**శివంపేట,మార్చి 03(సూర్యరేఖ)** శివంపేట్ మండలం పోతుల బోగూడ గ్రామానికి చెందిన చాకలి ఎల్లమ్మ అకస్మాత్తుగా సోమవారం ఉదయం మరణించారు.ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు..



**రామాయంపేట,మార్చి03(సూర్యరేఖ)** రామయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బండమీది స్వామి, బండమీది బాబుల తల్లి బండమీది సిద్ధవ్వ,లు అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు బానప్పగారి నర్సారెడ్డి కోరిక మేరకు మెదక్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆ బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కర్రె రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ వినికిడి దినోత్సవం..




**రామాయంపేట,మార్చి 03 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లింబాద్రి ఆధ్వర్యంలో రామాయంపేట మండల వ్యాప్తంగా చెవి వినికిడి సమస్య బలహీనతతో బాధపడుతున్న ప్రజలకు నివారించడం కోసమే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ వినికిడి సమస్యతో అనేకులు బాధపడుతున్నట్లు దీన్ని నివారించడం కోసమే అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ లింబాద్రి,డాక్టర్ సుకేసిని డెంటల్ డాక్టర్ జయలక్ష్మి,హెడ్ నర్స్ చెవి వినికిడి డాక్టర్ బి.శంకర్,ఆస్పత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో సబ్ రిజిస్టర్




**కామారెడ్డి,మార్చి03(సూర్యరేఖ)** నిజామాబాద్ అర్బన్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ దాడి జరిగింది.కార్యాలయంలో రెండో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న రామరాజు ఏసీబీకి చిక్కారు.రామరాజు ఓ వ్యక్తి నుంచి రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా నిజామాబాద్ ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కాగా ఇటీవల కాలంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సబ్ రిజిస్టర్లు ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్ విద్యుత్ నగర్ లో 1987లో ఓ వ్యవసాయ భూమిని భూమి యజమాని ఫ్లాట్లు చేసే యజమానులకు అమ్మడు భూమిని కొన్న యజమాని దేవునిపల్లి గ్రామపంచాయతీ నుండి అనుమతులు తీసుకొని లేఅవుట్ చేసి ఫ్లాట్లు విక్రయించాడు. ఇప్పుడు భూమి అమ్మిన వ్యక్తి వచ్చి నేను ఆ భూమిని అమ్మ లేదు అని కొందరు ద్వితీయ శ్రేణి రెవెన్యూ శాఖ అధికారులను మచ్చిక చేసుకుని అమ్మిన భూమిని మళ్లీ తన పేరు మీద భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఫ్లాట్లు చేసిన భూమిని మళ్లీ వ్యవసాయ భూమిగా ఎలా మారుస్తారని ఫ్లాటు యజమానులు నిలదీస్తున్నారు. త్వరలో ఫ్లాటు యజమానులందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు.దేవునిపల్లిలో ఫ్లాటు కొనాలన్నా,అమ్మాలన్నా ఫ్లాటు యజమానులకు తీవ్ర నష్టం జరుగుతుందని,ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మేలు చేయాలని కామారెడ్డి జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ..





## మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్

**మెదక్,మార్చి 03(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ,సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని వెల్లడించారు.

# వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన మోడల్ పాఠశాల విద్యార్థులు






**మందమర్రి,మార్చి 03 (సూర్యరేఖ)** పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించడం కోసం భువనగిరి జిల్లాలోని వన్ డే కిసాన్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంఎస్ఆర్ఐ) కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని వన్ డే కిసాన్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. పర్యటనలో భాగంగా నీటిని నిల్వ చేసే విధానాలను, పొలాలలో నాటు వేయడం,దున్నడం,పండిన పంటను కొయ్యడం,ధాన్యాలు దంచే పరికరాలను,మట్టిలో కుండలు తయారు చేసే నైపుణ్యాలను ప్రత్యక్షంగా సందర్శించి ఆ పనిలో మమేకమయ్యారు. వ్యయసాయం గురించి,అందులో లాభ నష్టాలు, ప్రభుత్వ సాయం,రైతు కుటుంబాన్ని అడిగారు. విద్యార్థుల ప్రశ్నలకు రైతు కుటుంబం ఓపికతో సమాధానమిచ్చారు.రైతులు పంటలను తమ సొంత పిల్లలలాగా చూసుకుంటారని, కష్టనష్టాలు వచ్చినా తాము వ్యవసాయం మాత్రము వదల బోమని వారు స్పష్టం చేసారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని,రైతే రాజు అని,రైతు లేనిదే మనకు ఆహారం లేదని,రైతులు సంతోషంగా ఉంటే దేశం మొత్తం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకోవడంతో మరింత జ్ఞానవంతులుగా తయారవుతారని తెలిపారు.క్షేత్ర సందర్శనతో విద్యార్థులకు మెరుగైన జ్ఞానాన్ని అందించడానికి దోహదపడుతుందని, దీనికోసమే ప్రభుత్వ పాఠశాలలు తోడ్పడతాయన్నారు. వ్యవసాయ క్షేత్ర పర్యటన విద్యార్థులకు ఎంతో లాభదాయకంగా ఉందని,తమ విద్యార్థులకు వ్యవసాయం పట్ల పూర్తి అవగాహన కలిగిందని రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఆద్యంతం కేరింతలతో, ఉల్లాసంగా, ఉత్సాహంగా వ్యవసాయ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# జయమ్మ పాఠశాలకు అందించిన సేవలు మరువలేనివి






**శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవీ విరమణ అభినందన సభ**

**రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,మార్చి 03** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ అభినందన సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జక్కన్నగారి జయమ్మ స్కూల్లో 27 సంవత్సరాలుగా ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ..జయమ్మ పాఠశాలకు అందించిన సేవలు మరువలేనివని తెలిపారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమైందని తెలిపారు.శేష జీవితం ఆనందమయంగా గడపాలని కోరారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు,తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

**తెలంగాణ ఉద్యమకారుడు రెడ్డి మల్లేష్**




**కామారెడ్డి,మార్చి03(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రెడ్డి మల్లేష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఉచిత బస్సు వల్ల లక్షలాది మంది ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమచారిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటారని,వాటిపై ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించలేదని నష్టపోతున్న ఆటో డ్రైవర్లపై స్పష్టమైన ప్రకటన చేయాలని రెడ్డి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల అంతా ఐక్యతగా ఉండాలని ఆయన తెలిపారు.మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్లు నష్ట పోయినందుకు నెలకు రూ.15 వేల రూపాయలు ఇవ్వాలని రెడ్డి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి గెలుపు



**కామారెడ్డి,మార్చి03(సూర్యరేఖ)** కరీంనగర్,అదిలాబాద్,మెదక్,నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మల్కా కొమరయ్య విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఆయన విజయం సాధించారు.దీంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ..బిజెపి అభ్యర్థి గెలుపునకు కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు అభినందనలు తెలిపారు.ఈ విజయం పరంపర ఇలాగే కొనసాగాలని పార్టీ శ్రేణులకు నీలం చిన్న రాజులు పిలుపునిచ్చారు.

## బెల్లంపల్లి 13వ వార్డులో మెడికల్ షాప్ ఓపెనింగ్

**ముఖ్య అతిథిగా పాల్గొని మెడికల్ ఓపెనింగ్ చేసిన నాతరి స్వామి**







**బెల్లంపల్లి,మార్చి03(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం గాంధీనగర్ శ్రీ బుగ్గ రాజా రాజేశ్వర స్వామి కమాన్ వద్ద పాత బెల్లంపల్లికి చెందిన ఆవునూరి వెంకటేష్ నూతనంగ దుర్గా మెడికల్ అండ్ జనరల్ స్టోర్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కారుకూరి రాంచందర్, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీ స్వామి హాజరై షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తే భూమయ్య, యజమాని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం

ఇబ్బందులు పడుతున్న ఆ ప్రాంతవాసులు

**కారంపూడి :** పల్నాడు జిల్లా మండల కేంద్రమైన కారంపూడిలో చెక్ పోస్ట్ సెంటర్లో విద్యుత్ స్తంభానికి ఆదివారం ట్రాక్టర్ ఢీకొనడంతో గత రెండు రోజుల నుండి విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు తాగునీటి అవసరాలకు, ప్రార్థనలకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ అధికారులు స్తంభం పడిపోయిన పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో బోరు నీరు కూడా వివిధ ప్రాంతాలకు సరఫరా కాకపోవటంతో ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని ప్రజల కోరుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏ ఈ రామాంజనేయులను వివరణ కోరగా విద్యుత్ స్తంభాన్ని ఆ ప్రాంతానికి తరలిస్తున్నామని మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.

# కాంగ్రెస్ కి బిగ్ షాక్..రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌లోకి చేరికలు

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది..కరువు తెచ్చింది..**

**రాష్ట్రానికి బీఆర్ఎస్ ఏ రక్షణ కవచం..**

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు..**

**పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



**గండిపేట్,మార్చి 03** కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత విధానాల వల్లే కరువు సంభవించిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,ల సమక్షంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి సీనియర్ నాయకులు బండ్లగూడ జాగీర్ ఉపసర్పంచ్ సుధాకర్ గౌడ్,హరికృష్ణగౌడ్,ఉదయ్ గౌడ్,అనురాధ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. బీఆర్ఎస్ రోజు రోజుకు బలమైన శక్తిగా ఎదుగుతున్నద న్నారు.పూర్వవైభవం తెచ్చుకుంటూ పార్టీ ముందుకు పురోగమి స్తున్నదన్నారు.త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు ఇప్పటి నుంచే సిద్ధం అవుతున్నారన్నారు. కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కార్తీక్ రెడ్డి ఆరోపించారు.రాష్ట్రాన్ని కెసిఆర్ ఆదర్శంగా నిలిపితే కాంగ్రెస్ సంక్షోభంలోకి నెట్టిందని,ఏడాదికాలంగా ప్రజలకు ఏమి చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమీ లేదని,మాటలు తప్ప చేతలు లేవని రుజువైందని,ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై భ్రమలు తొలగిపోతున్నాయని,కాంగ్రెస్ కు తగిన గుణపాఠం తప్పదన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం మొదలైందని, కెసిఆర్ పదేళ్ల పాలన సబండ వర్గాలకు స్వర్ణ యుగం అయితే,రేవంత్ రెడ్డి పాలన చీకటి యుగమని అన్నారు, ఉమ్మడి రాష్ట్రంలో కరువు తండా వించేదని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే కనిపిస్తుందని,కేసీఆర్ పాలనలో చెరువులు వేసవిలో కూడా అలుగులు దుకాయాని అన్నారు. అసమర్ధ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యి తీసి పాతరేశారన్నారు. దేశంలోనే అగ్ర భాగాన ఉన్న తెలంగాణను ఆఖరి స్థానానికి పడేసారన్నా రు.గత ఏడాది పది శాతం నమోదైన జీఎస్టి వసూళ్లు.. ప్రస్తుతం కేవలం ఒకే ఒక్క శాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటైన విషయమని అన్నారు.చెత్త నిర్ణయంలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసం అని..మతిలేని ముఖ్యమంత్రి గోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం అని కార్తీక్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడం ప్రజల హృదయ స్పందనకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగవ మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్,రవికుమార్, శాంతి నాయక్, వీరేందర్, సాయి, చందు,పెంటయ్య యాదవ్, ఇస్మాయిల్, కీర్తికాంత్, మహేష్, జ్యోతి, మల్లీశ్వరి వినోద్, మాలిక్, మహేష్, మహేందర్, బాబురావు, శ్వేత, స్వరూప, భాగ్యలక్ష్మి,పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# మణికొండ మున్సిపాలిటీలో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు**

**సీతారాం ధూళిపాళ**




**మణికొండ,మార్చి03** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ మున్సిపల్ పరిధిలో తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని నానక్ రాంగూడ ఫైనాన్షియల్ జిల్లా ఐఆర్డీఏ ఆఫీసు వెనుక గల సంబంధిత అగ్నిమాపక దళ డైరెక్టర్ జనరల్ ఫైర్ సర్వీస్ నాగిరెడ్డిని కలిసి కోరారు.సోమవారం ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడు తూ...అగ్నిమాపక నిరోధక వాహనాలు అందుబాటులో లేనందు వల్ల సమయానికి ప్రమాద స్థలానికి రాకపోవడం వలన సమయస్ఫూర్తితో ప్రమాదాలను అరికట్టలేకపోతు న్నామని అన్నారు. స్థానికంగా అగ్నిమాపక శాఖ సెంటర్ లేకపోవడం బాధకరమన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రెండు లక్షల పైచిలుకు జనాభా కలిగిన మణికొండ పరిసర ప్రాంతాలలో ఫైర్ సర్వీస్ లేని లోటును తెలియజేశారు. వెంటనే సెంటర్ ను ఏర్పాటు చేయమని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్,ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్,సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్,ఉపేందర్నాథ్ రెడ్డి,సంఘం శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్,యాలాల కిరణ్,కందాడ ప్రవీణ్, సుమనళిని,షేక్ ఆరిఫ్,ఆరీఫ్ మహమ్మద్, సుమన్,యాలల బెన్నీ,అశ్వక్ అలి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాము

**త్వరలోనే కౌతాళం కి 100 పడకల హాస్పిటల్ ను శాంక్షన్ చేయిస్తాము**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి**

**ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హో దను కోరుకోవడం జగన్ అవివేకం**

**బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ**



**కౌతాళం** రాష్ట్ర అభివృద్ధి ధ్యేయం ఒక కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా కోరుకోవడం జగన్ అవివేకమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం మండల అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ కౌతాళం మండలానికి మండలానికి 100 పడకల హాస్పిటల్ ను అమలు చేయిస్తామని ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలన్నిటిని బిజెపి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకొని వెళ్ళామని ఆయనను కౌతాళం మండలానికి తీసుకొని వచ్చి వంద పడకల హాస్పిటల్ ను త్వరలోనే అమలు చేయించి నిర్మిస్తామని తెలిపారు. 2014 ఎన్నికల్లో వైసీపీకి ఆంధ్రప్రదేశ్ లో 68 సీట్లు తెలంగాణలో 2 సీట్లు ప్రజలు గెలిపించడం జరిగింది అప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉండి అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా కాలయాపన చేశారు. మరియు 2019 ఎన్నికల్లో ప్రజలు 155 సీట్లను వైసిపికి కట్టబెట్టిన అప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా మూడు రాజధానులను చేస్తానంటూ కలుబులి మాటలకి పరిమితమయ్యాడని సర్వనాశనం చేశారని. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు అహర్నిశలు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని. వైసిపి పార్టీకి అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే కనీసం 18 సీట్లను గెలవాలి 11 సీట్లకు పరిమితమైన జగన్మోహన్ రెడ్డికి పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఎందుకు ఇస్తారని ప్రశ్నించరు. జగన్మోహన్ రెడ్డికి ప్రజలు శ్రేయస్సు కంటే పదవులే ముఖ్యం అని చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదను కోరుకోవడం అవివేకం అని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ,రాజధాని లేని రాష్ట్రంగా చేశారు మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో శూన్యంగా మారింది. అందువలన రాష్ట్రంలో బిజెపి జనసేన టిడిపి కూటమి పార్టీలకు ప్రజలు ఇంత గొప్ప విజయాన్ని అందించారు అని బిజెపి రాష్ట్ర నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న మరియు కోసిగి మండల అధ్యక్షులు రాముడు మరియు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదంతస్తుల లోపు భవనాల నిర్మాణాల అనుమతులకు స్వీయ ధృవీకరణ పత్రం చాలు

**అమరావతి :** భవన నిర్మాణదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది...ఇకపై 18 మీటర్ల లోపు లేదా ఐదంతస్తుల లోపు భవనాల నిర్మాణాల అనుమతులకు స్వీయ ధృవీకరణ పత్రం ఇస్తే సరిపోతుంది...టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి అవసరం లేకుండానే భవన నిర్మాణాలకు పర్మిషన్ వచ్చేస్తుంది...కాకపోతే భవన యజమానులు రిజిస్టర్డ్ ఎల్ టీపీలు,ఇంజినీర్లు లేదా ఆర్కిటెక్ట్ ల సమక్షంలో సరైన పత్రాలు సమర్పించి స్వీయ ధృవీకరణ(అఫిడవిట్)ఇవ్వాల్సి ఉంటుంది...దీనికి సంబంధించి గత నెలలోనే భవన నిర్మాణ అనుమతులకు కొత్త విధానం అమల్లోకి తీసుకొస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది...భవన నిర్మాణాల అనుమతుల ప్రక్రియను త్వరితగతిన జారీ చేసేలా ఈ కొత్త విధానాన్ని సర్కార్ అందుబాటులోకి తీసుకొచ్చింది...సెల్ఫ్ సర్టిఫికేషన్ ద్వారా నిర్మాణాలకు అనుమతులిచ్చేందుకు అవసరమైన సాఫ్ట్ వేర్ ను ఓఖఆఖఓా పోర్టల్ లోకి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మంత్రి నారాయణ తెలిపారు.ఈ విధానం ఆమోదం పొందిన లేఅవుట్లు,గ్రామ కంఠం,సర్కులేషన్ ప్లాన్లు ఉన్న ప్రాంతాలు,1985 కు ముందు నిర్మించిన భవనాల పునర్మిణానానికి ఉపయోగపడుతుందని మంత్రి చెప్పారు.

## మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**రాజన్నసిరిసిల్ల :** కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడంలో రైటర్ల పాత్ర కీలకం రెండవ దశ శిక్షణలో భాగంగా నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణ. జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెడవ దశ రైటర్స్ శిక్షణలో భాగంగా 15 రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నమోదు అయిన ప్రతి కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్,ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి,నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నేర చేదనలో సాక్షదారాలు సేకరించడం, కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడం వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటు విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు, వివిధ నేరస్థలలు సందర్శించిన సమయంలో సాక్షాదారలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి,నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి,ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎం ఎం పంపించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఎస్పి వెంట ఇన్స్పెక్టర్ మధుకర్ సిబ్బంది ఉన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగు 43 కేంద్రాల వద్ద

**163 బిఎన్ ఎస్ ఎస్ 2023 సెక్షన్ అమలు**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 5-03-2025 నుండి 25-03-2025 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 43, పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్, 2023 సెక్షన్ విదించనైనది, తేది 5-03-2025 నుండి 25-03-2025 వరకు ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం 2:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్ ల నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు.

**జీవితంలో బ్రతకాలని ఆశ .....కానీ ఆర్థిక స్థోమత లేదు.**

**నయం కానీ వైద్యం.**

**చాగలమర్రి :** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మానవత్వం చాటుకొని అనాథ గా మారిన యువకుడిని నగళ్లపాడు లోని నిరాశ్రయుల వసతి గృహంలో చోటు కల్పించారు. వల్లంకొండు సాయి సుదర్శన్ మాట్లాడుతూ చాగలమర్రి మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన సంగటి సంజీవ రెడ్డి తన తల్లిని కోల్పోవడంతో అనాదగ మారి ఆరోగ్యం క్షీనించడంతో ఆర్థిక స్థోమత లేక ఆళ్ళగడ్డ బస్టాండ్ సమీపంలో కనిపిస్తే వల్లంకొండు సాయి దయార్థ హృదయాలతో తనకు చోటు కలిపించాడు.ఎవరైన దాతలు ఆరోగ్యం పరంగా , ఆర్థికంగా సహాయం చేయాలి అనుకున్నవారు ఈ నంబర్ కు ఫోన్ పే చేయగలరని మనవి 9948340319.ప్రస్తుతానికి తనకు అవసరమయ్యే సామగ్రి కూడా ఎవరైన స్పందించి దాత రూపంగా సహాయం చేయాలని ఆయన కోరారు.

## మంత్రి లోకేష్‌ను కలసిన మాజీ జడ్పీ ఛైర్మన్ బత్తిన వెంకట రాముడు

**తుగ్గలి :** ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను మంత్రాలయం నందు ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తో బత్తిన వెంకటరాముడు మాట్లాడుతూ పత్తికొండ ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలని,అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గానికి హంద్రీనీవా ద్వారా ప్రజలకు త్రాగు మరియు సాగునీరు అందించాలని కోరినట్లు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు తెలియజేశారు.అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గానికి కంపెనీలను తీసుకొచ్చి యువతను ఆదుకోవాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని మంత్రి లోకేష్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం

ఇబ్బందులు పడుతున్న ఆ ప్రాంతవాసులు

**కారంపూడి :** పల్నాడు జిల్లా మండల కేంద్రమైన కారంపూడిలో చెక్ పోస్ట్ సెంటర్లో విద్యుత్ స్తంభానికి ఆదివారం ట్రాక్టర్ ఢీకొనడంతో గత రెండు రోజుల నుండి విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు తాగునీటి అవసరాలకు, ప్రార్థనలకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ అధికారులు స్తంభం పడిపోయిన పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో బోరు నీరు కూడా వివిధ ప్రాంతాలకు సరఫరా కాకపోవటంతో ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని ప్రజల కోరుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏ ఈ రామాంజనేయులను వివరణ కోరగా విద్యుత్ స్తంభాన్ని ఆ ప్రాంతానికి తరలిస్తున్నామని మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.

# ప్రభాస్, ప్రశాంత్ వర్మ సినిమాలో క్రేజీ హీరోయిన్..

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.





# ఎన్టీఆర్ 'డ్రాగన్' అంచనాలు మీ ఇష్టం..

ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ బడ్జెట్‌తో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. దీనికి 'డ్రాగన్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో 3000 మంది ఆర్టిస్టులతో షూటింగ్ మొదలుపెట్టారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన యలమంచిలి రవి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు ఈ చిత్రం కోసం యునీక్ స్క్రిప్ట్ రెడీ చేశారని రవి చెప్పారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఎంత కలెక్ట్ చేస్తుంది అనడానికి స్కై ఈజ్ ద లిమిట్ అని చెప్పి సినిమాపై అంచనాలు పెంచేశారు. "ఇంటర్‌నేషనల్ స్థాయి కథ ఇది. మీరు ఎంతైనా ఊహించుకోండి. ఎన్ని అంచనాలైనా పెట్టుకోవచ్చు. అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని రవి శంకర్ అన్నారు. ప్రశాంత్ నీల్ తారక్ కాంబో అనగానే సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పుడు రవి శంకర్ చేసిన వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు రెట్టింపు చేశారు. ఇందులో తారక్ సరసన రుక్మిణీ వసంత్ కథానాయికగా నటించనుంది. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

## తెలుగులో క్రేజీ ఆఫర్ అందుకున్న డ్రాగన్ బ్యూటీ

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ రెస్పాన్స్ తో దూసుకుపోతున్న సినిమా డ్రాగన్. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ సినిమా కయాదు లోహర్ హీరోయిన్. ఈ సినిమాతోపాటు అటు హీరోయిన్ కయాదు లోహర్ సైతం చాలా ఫేమస్ అయ్యింది. ఈ చిత్రంలో డ్రాగన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ ఒక హీరోయిన్ నటించగా.. సెకండ్ హీరోయిన్ గా కయాదు లోహర్ ఎంట్రీ అదిరిపోతుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ అడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి అలరించనుంది. టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ సినిమాలో ఈ బ్యూటీ హీరోయిన్ గా ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. విశ్వక్ సేన్, దర్శకుడు అనుదీప్ కె.వి కాంబోలో రాబోతున్న సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్ గా ఎంపికైందని టాక్ వినిపిస్తుంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఫంకీ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు. ఇటీవల, కయాదు లోహర్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో తెలుగులో మాట్లాడుతున్న వీడియోను షేర్ చేసింది. అదే సమయంలో, అభిమానుల ప్రేమకు ఆయన కృతజ్ఞతలు కూడా తెలిపింది. ఈ వైరల్ వీడియోలో, తాను త్వరలో తెలుగు సినిమాలో నటిస్తున్నా అని తెలిపింది.






# నాని పిలకల లుక్.. మరో డిఫరెంట్ మూవీ

'దసరా' నుంచి రూట్ మార్చిన నాని.. మాస్ సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం 'హిట్ 3' చేస్తున్నాడు. రీసెంట్ గా నాని పుట్టినరోజు టీజర్ రిలీజ్ చేయగా అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు శ్రీకాంత్ ఓదెలతో తీస్తున్న 'ప్యారడైజ్' గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియో ప్రారంభంలోనే బూతులు కూడా ఉంటాయనే వార్నింగ్ ఇచ్చారు. 'ప్యారడైజ్' ప్రపంచం ఎలా ఉండబోతుందనే చూపించేశారు. వీడియో మొత్తంలో ఆ కాకుల రిఫరెన్సులు గట్టిగాన ఉన్నాయి. ఇది కడుపు మండిన కాకుల కథ.. జమానా జమానా కెల్లి నడిచే శవాల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పెంచి పోసిన ఓ జాతి కథ అంటూ సాగే డైలాగ్ ఆకట్టుకుంది. నాని ఫేస్ చూపించలేదు గానీ పిలకలు వేసుకుని, మెడలో చైన్లతో చేతిలో గన్స్ తో చాలా వైవిధ్యంగా ఉన్నాడు. ఇందులో నాని తల్లిపాత్రలో సోనాలి కులకర్ణి అనే సీనియర్ నటి కనిపించబోతుంది. ఒకప్పటి సికింద్రాబాద్ బ్యాక్ డ్రాప్ స్టోరీ ఇది. గ్లింప్స్ చూస్తుంటే బహుశా ఇందులో హీరోయిన్ పాత్ర ఉండకపోవచ్చనిపిస్తుంది. అనిరుధ్ మ్యూజిక్ కూడా డిఫరెంట్ గానే ఉంది. 2026 మార్చి 26న మూవీ థియేటర్లలోకి వస్తుందని ప్రకటించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,